అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
సోమవారం 20 ఫిబ్రవరి 2023

ఘనంగా సేవాలాల్ మహా జయంతి

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మండలం బూర్గులతండా గ్రామంలోబంజారా ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి బూర్గులతండా సర్పంచ్ రోజా నాగునాయక్ పూలమాలలు వేసి సేవలాల్ మహారాజ్ గొప్పతనాన్ని తాండ ప్రజలకు వివరించారు.అందరూ బోగ్ బండారు కార్యక్రమం నిర్వహించి ప్రజలకు అన్న ప్రసాదం అందించారు.ఈ కార్యక్రమంలో తండా నాయకులు ప్రజలు ,ఉద్యోగులు,విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్, హమ్ బంజారా సారథులు రామ్ లక్ష్మణ్‌భాషా, సోమ్లా, వెంకట్, వినోద్, సురేష్, నాగు,మస్తాన్ ,మర్రి చెన్నా తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపురం మండలాన్ని ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని,ప్రభుత్వం వెంటనే గెజిట్ చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష ఆదివారం నాటికి 1194వ రోజుకు చేరుకుంది.దీక్షకు కలకుంట్ల కొమురయ్య, బండారి రాజు కటకంనగేష్, ముత్యాలభిక్షపతి, గుర్రంసిద్ధిరములు, బుడిగే పెంటయ్య కటకంగణేష్, ఆడెపు శ్రీశైలం మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్,ఎంపీటీసీ రేణుక పెంటయ్యగౌడ్, ఉపసర్పంచ్ రామిండ్ల నరేందర్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జిల్లాకేంద్రంలో ప్రచారహోరు

- ప్రజా సమస్యలపై గళమెత్తుతున్న సీపీఐ(ఎం)
- నువ్వా నేనా అంటూ నాయకుల మధ్య కార్యక్రమాలు
- దూకుడు పెంచిన మంత్రి జగదీశ్‌రెడ్డి
- తగ్గేదెలేదంటున్న మాజీమంత్రి దామోదర్‌రెడ్డి
- ఒక్క అవకాశం అంటున్న రమేశ్‌రెడ్డి
- ఇదే చివరి పోటీ అంటున్న సంకినేని

నవతెలంగాణ-సూర్యాపేట

ముందస్తు ఎన్నికల ఊహల నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని పలు పార్టీల నాయకుల మధ్య ప్రచార సందడి వేడి నెలకొంది.నాయకుల వివిధ కార్యక్రమాల ప్రచారహోరుతో పార్టీలలో హడావుడి నెలకొంది.బీఆర్ఎస్, సీపీఐ(ఎం), కాంగ్రెస్, బీజేపీ పార్టీలు వివిధ కార్యక్రమాలను చేప్పడుతున్నాయి.ప్రధానంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఈసారి కూడా ముందస్తు ఎన్నికలకు వెళ్తారనే ప్రచారం సాగుతోంది.ఇందుకు తగ్గట్టుగానే ప్రభుత్వ కార్యక్రమాలలో వేగం పెరగడంతో పాటు



అధికార పార్టీ కి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు తమ తమ నియోజకవర్గాలలో విస్తృతంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల 'దరి' చేరుతున్నారు.ముందస్తు ఎన్నికల ప్రచారం నేపథ్యంలో అన్ని పార్టీలు ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ సమావేశాలు, రహస్య మంతనాలు, చేరికలు, ఇంటింటి ప్రచారం,పాదయాత్రలు,పరామర్శ లాంటి కార్యక్రమాలలో బిజీ బిజీగా ఉన్నాయి. దీంతో జిల్లా కేంద్రం అంత ఎన్నికల సందడిగా నెలకొంది.ఇది ఇలా ఉండగా విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి అభివృద్ధి కార్యక్రమాలతో తన ప్రచారకార్యక్రమాలలో వేగం పెంచారు.ఇతర పార్టీల విమర్శలు, ఆరోపణలు, ఎత్తుగడలను పట్టించుకోకుండా తన ప్రచారాన్ని మౌనంగా కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగానే కొన్ని రోజులుగా ఆయన షాది ముబారక్, కళ్యాణలక్ష్మి పథకాల లబ్ది దారులకు ఇంటింటికీ కలియ తిరుగుతూ చెక్కులను అందజేసిన విషయం తెలిసిందే.



అదేవిధంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనాలు, పెండ్లిలు,శుభకార్యాయాలు, చావులు, సంతాపాలు,పలకరింపులు ఇలా వివిధ కార్యక్రమాలతో నిత్యం ప్రజల తో సత్సంబంధాలు కొనసాగిస్తున్నారు.ఇది గాక ఎవరైనా ఏదైనా సమస్యలతో బాధపడుతుంటే అక్కడికక్కడే వాటిని పరిష్కరిస్తూ వారికి భరోసా కల్పిస్తున్నారు. వివిధ రకాల ఆపరేషన్లు, తదితర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి సీఎం రిలీఫ్‌ఫండ్ కింద ఆదుకుంటున్నారు.కొందరికి వ్యక్తిగతంగా ఆర్థికసాయం అందజేస్తున్నారు.నియోజకవర్గంలో ఎక్కువ సమయం ప్రజలతో మమేకమై ఉండడానికి ప్రయత్నిస్తున్నారు.పట్టణంలో పూర్తి కావొస్తున్నా వివిధ అభివృద్ధి పనుల ప్రారంభానికి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తీసుకొచ్చేందుకు యత్నిస్తున్నారు.తన కార్యక్రమాలతో ఎన్నికల 'హీట్'ను పెంచారని చెప్పక తప్పదు.ఇదిలా ఉండగా ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీలో టికెట్ల లొల్లి బాహాటంగా కనిపిస్తుంది.టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, కరడుగట్టిన కాంగ్రెస్ వాదిగా పేరుగాంచిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి టికెట్‌పై పూర్తి భరోసాతో ఉన్నారు. ఇటీవల ఆయన తన రెండు మోకాళ్లకు ఆపరేషన్ చేయించుకున్న తర్వాత పూర్తిగా కోలుకుని తగ్గేదెలేదంటూ ఆయన నియోజకవర్గంలో పలు పర్యటనలు చేపట్టారు. ఇందులో భాగంగా ప్రధానంగా పలు



పెండ్లిండ్లకు, ఫంక్షన్లకు, పరామర్శలు, దేవాలయాల సందర్శనతో పాటు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ఉత్సాహ పరుస్తున్నారు.అదేవిధంగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి కోటాలో టిక్కెట్ తనదేనని భరోసాతో ఉన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి నియోజకవర్గంలో హాత్ సే హాత్ జోడో యాత్ర ద్వారా పాదయాత్ర నిర్వహిస్తూ రాహుల్‌గాంధీ సందేశాన్ని గ్రామాల్లో ప్రజలకు వివరిస్తున్నారు.పలు ప్రాంతాల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నారు. తనకు అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు.ఇరు వర్గాలు కూడా వేర్వేరుగా కార్యక్రమాలు నిర్వహిస్తు వస్తున్నారు.వీరి సమన్వయం కోసం నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలు వేచి చూస్తున్నారు.ఇక సీపీఐ(ఎం) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాల పట్ల స్పందిస్తూ వివిధ ఆందోళన కార్యక్రమాలు చేపడుతుంది. నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజా గొంతుకగా పార్టీ నిలుస్తోంది.ఇటీవలే రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం,కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మీ లు పార్టీ శిక్షణా తరగతులలో పాల్గొని నాయకత్వానికి దిశ,దశ చూపుతున్నారు. జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అనుబంధ సంఘాలను కలుపుకుని వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.ఇకపోతే బీజేపీ నుండి సంకినేని



వెంకటేశ్వరరావు కూడా నియోజకవర్గంలో ప్రజా గోసా బీజేపి భరోసా కార్యక్రమంతో విస్తృత పర్యటనలు చేస్తున్నారు.మండల సమావేశాలు నిర్వహిస్తూ వస్తున్నారు.ఇవే తనకు చివరి ఎన్నికలంటూ ప్రజల వద్దకు వెళ్తున్నారు.జిల్లా కేంద్రంలో అప్పుడప్పుడు మీడియా సమావేశాలు నిర్వహిస్తూ అధికార పార్టీని ఇరుకున పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. వైఎస్ఆర్‌టీపీ నుండి ఇన్‌చార్జి పిట్టా రాంరెడ్డి పార్టీ అధినేత్రి షర్మిలతో నియోజకవర్గంలో ఇటివలే పాదయాత్రలు నిర్వహింపజేసి ప్రజల చేరువయ్యేందుకు ప్రయత్నం చేశారు.ఇక టీజేఎస్ నుండి ధర్మార్జున్ కూడా ప్రభుత్వ లోపాలను ఎత్తి చూపుతూ కరపత్రాలు పంపిణీ చేస్తున్నారు. ఈ రకంగా ప్రధాన పార్టీలన్నీ వివిధ కార్యక్రమాలతో స్పీడ్ పెంచడంతో జిల్లాకేంద్రంలో రాజకీయ వేడి రాజుకుంటుంది.ప్రచారాలు, సమావేశాలు, చేరికలు ,ఇంటింటి ప్రచారాలు, ముఖ్య నేతల పర్యటనలతో జిల్లా కేంద్రంలో ముందస్తు ఎన్నికల వాతావరణం నెలకొంది.దీంతో ఆయా పార్టీలలో సందడి నెలకొంది.

పారిశ్రామిక కార్మికుల సమస్యలపై సర్వే

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య

నవతెలంగాణ-భువనగిరి

ఈనెల 10 నుండి మార్చి 5వ తేదీ వరకు రాష్ట్రంలోని అన్ని పారిశ్రామిక కార్మికుల సమస్యలపై సీఐటీయూ ఆధ్వర్యంలో సర్వే నిర్వహిస్తున్నామని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరయ్య తెలిపారు. ఆదివారం భువనగిరిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.పారిశ్రామిక కార్మికులకు కనీస వేతనం అమలు కావడం లేదన్నారు.ప్రభుత్వం సుమారు 12 ఏండ్ల కింద నిర్ణయించిన వేతనాలనే పారిశ్రామిక యాజమాన్యాలు నేటికీ అమలు చేయడం లేదన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడుల వల్ల కార్మికులకు ఉపయోగం లేదన్నారు.కార్పొరేట్ యొక్క మేలుకోరే విధంగా లేబర్‌కోడ్‌లు తీసుకొచ్చారని తెలిపారు. రాత్రి, పగలు షిఫ్ట్ విధానాన్ని తీసుకొచ్చి కార్మకులపై పనిభారం మోపిందన్నారు.8 గంటల పని స్థానంలో 12 గంటల పని విధానం తీసుకొచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు.పారిశ్రామిక కంపెనీలలో 70 శాతం కాంట్రాక్టు కార్మికుల వినియోగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు.ఉత్తర భారతదేశం నుండి ఇతర ప్రాంతాల నుండి వలస కార్మికులు తెలంగాణకు వచ్చి పనులు చేస్తున్నారని తెలిపారు.వారి శ్రమను దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వలస కార్మికులకు చిన్నచిన్న షెడ్లు వేసి పందికొక్కులు తిరిగే వాటిని అందిస్తున్నారని తెలిపారు. కనీసమౌలిక సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. వారితో చాకిరి చేయించుకుంటున్నారని విమర్శించారు. కార్మికులు యూనియన్లు పెట్టకుండా యాజమాన్యాలు దాడులు చేస్తున్నాయని విమర్శించారు. కార్మిక శాఖ యాజమాన్య శాఖగా మారిందని,వారి సమస్యలకు మద్దతుగా పరిష్కారం చూయించ లేకపోతుందని విమర్శించారు.పారిశ్రామికుల కార్మికుల సమస్యల సర్వేతో పాటు వాటి పరిష్కారం కోసం సంతకాల సేకరణ, నిరాహార దీక్షలు, ధర్నాలు, ప్రదర్శనలు కొనసాగిస్తామన్నారు.చలో హైదరాబాద్ ద్వారా లేబర్ డిపార్టుమెంట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు.కార్యక్రమానికి వేలాదిమంది కార్మికులు తరలిరావాలని పిలుపునిచ్చారు.ఆడ, మగ, వలస కార్మికులు, స్థానిక కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు అనే భేదం లేకుండా లేబర్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని



విజయవంతం చేయాలని కోరారు.కార్మిక సమస్యలను పాలకులు పరిష్కారం చేయకపోతే రానున్న రోజులలో సమరశీల ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కల్లూరి మల్లేశం, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి పాండు, నాయకులు మాయ కష్ణ, గంధమల్ల మాతయ్య, భాగ్య పాల్గొన్నారు.

గిరిజనసంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- పోస్టర్ ఆవిష్కరణలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మార్చి ఒకటి రెండు, మూడు తేదీలలో మిర్యాలగూడలో జరిగే తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మూడో మహాసభలలో జయప్రదం చేయాలని మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి



రంగారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చ్ ఒకటో తేదీన బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు హనుమాన్‌పేట ప్లైఓవర్ బ్రిడ్జి నుండి రవీంద్ర భారతి వరకు భారీ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు రవీంద్ర భారతి గ్రౌండ్‌లో బహిరంగ సభ జరుగుతుందని, దీనికి మాజీ ఎంపీ, ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ నాయకురాలు బృందాకారత్, మాజీ ఎంపీ, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ ఎంపీ, ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ మీడియం బాబురావు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎం. ధర్మానాయక్, ఆర్.శ్రీరామ్‌నాయక్‌తో పాటు జిల్లా నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. మార్చి 2,3 తేదీలలో ప్రతినిధుల మహాసభ జరుగుతుందని, దీనికి రాష్ట్ర నలు మూలాల నుండి సుమారు 1000 మంది ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. బహిరంగ సభకు గిరిజనులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డబ్బికార్ మల్లేష్, రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ దిరావత్ రవినాయక్, కోశాధికారి మూడవత్ రవినాయక్, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, భవాండ్ల పాండు, తిరుపతి రామ్మూర్తి, ఆయూబ్, ఆకారపు రాములు, రామారావు, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు అండగా జన చైతన్య ట్రస్ట్



నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని పేద కుటుంబాలకు అండగా జనాచైతన్య ట్రస్ట్ ఉంటూ వారి కావలిసిన ఆర్థిక సహకారం అందిస్తూ అండగా ఉంటుందని ట్రస్టు ఫౌండర్ పినపరాల్ల వంశీ, అధ్యక్షుడు పారా సాయి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఒకటో వార్డు పరిధిలో దద్దనాల చెరువులో నివాసముంటున్న తిరగమల్ల పుష్పమ్మ అనే వృద్ధురాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉందన్న విషయాన్ని తెలుసుకొని 25 కేజీల బియ్యాన్ని, నిత్యావసర సరుకులను అందించినట్లు తెలిపారు. తమ సేవా కార్యక్రమాలను ఇక ముందు కూడా పేదల కోసం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పిల్లి శివశంకర్, కార్యదర్శి దగ్గుపాటి రమేష్, కాశి విశ్వనాథ్ రమేష్, జయంత్ పాల్గొన్నారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-నేరేడుచర్ల

స్థానిక లిటిల్ ఫ్లవర్ అంజలి హై స్కూల్ లో ఆదివారం2001-2002 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు గత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరి యోగ క్షేమాలు మరొకరు అడిగి తెలుసుకున్నారు .అనంతరం ఆటాపాట కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం స్కూల్ ప్రిన్సిపాల్ సైదిరెడ్డిను కలిసి సమ్మేళనానికి అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పచ్చవ జగదీష్, వినోద్, నాగరాజు, కోటేశ్వరరావు, కోటిరెడ్డి, జయందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సంజీవ్‌రెడ్డి, సంతోష్, వెంకన్న, లక్ష్మారెడ్డి, శ్రీను, జి.సంజీవ్‌రెడ్డి, జ్యోతి, మన్సూర్, నాగమణి పాల్గొన్నారు.

ప్రయివేట్ విద్యాసంస్థల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-చివ్వెంల

భవిత జూనియర్ కళాశాలలో జరిగిన ప్రమాదం చాలా బాధాకరమని, ఇలాంటి సంఘటనలు జరగకుండా విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ సూర్యాపేట జిల్లా కార్యదర్శి భాషపంగుసునీల్ డిమాండ్ చేశారు.ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.సూర్యాపేట పట్టణంలో ఉన్నటువంటి ప్రైవేట్ విద్యాసంస్థలు నిబంధనలు పాటించకపోవడంతోనే ఈ ప్రమాదం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణం వేరే ప్రభుత్వ హాస్పిటల్‌కు చేరుకొని విద్యార్థుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం విద్యార్థులు పదిమందికి పైన గాయపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.గాయపడిన విద్యార్థులకు వెంటనే మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

చేతి వృత్తిదారులకు ప్రభుత్వం ఉపాధి కల్పించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

చేతి వృత్తిదారులకు ప్రభుత్వం ఉపాధి కల్పించాలని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మున్సిపాలిటీ కేంద్రంలో వృత్తిదారులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రోత్సాహం లేక కార్మికులు,చేతివృత్తిదారులు అర్థాకలిలో అలమటిస్తున్నారన్నారు.చేతి వృత్తుదారులకు ప్రభుత్వం ఉపాధి కల్పించాలని, అర్హులందరికి డబుల్ బెడ్రూం ఇండ్లు, స్థలాలు ఇవ్వాలని కోరారు.ఇండ్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షలు ఇవ్వాలని కోరారు.దళితబంధు మాదిరిగా వృత్తిదారుల బంధు



ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కమ్మరి నర్సయ్య, బ్రహ్మం, నాగాచారి, శీను తదితరులు పాల్గొన్నారు.

తారకరత్న మృతి బాధాకరం



నవతెలంగాణ-కోదాడరూరల్

తెలుగు సినీ నటుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు నందమూరి తారకరత్న మృతి బాధాకరమని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. ఆయన ఆకస్మిక మరణం సినీ రంగంతో పాటు తెలుగుదేశం పార్టీకి, ఎన్టీఆర్ అభిమానులకి తీరని లోటన్నారు. అనంతరం వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని రెండు నిమిషాలు మౌనం పాటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఉప్పుగండ్ల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పిడతల శ్రీనివాసరావు, నియోజకవర్గ నాయకులు ముత్తనేని సైదేశ్వరావు, నంబూరిసూర్యం, మండల నాయకులు సాతులూరి గురవయ్య, ఉన్నం హన్మంతరావు, కోదాటిగురవయ్య జనపనేనికృష్ణారావు, చాపల శ్రీను, కొండా సోమయ్య, సజ్జారామెహన్, కొల్లు సత్యనారాయణ, చల్లాబాబు, గద్దే మురళి, గౌని శ్రీనివాసగౌడ్, జనార్దన్‌రెడ్డి, ఏటుకూరి సురేష్, వనపర్తి నాగేశ్వరావు, బండారు వెంకటేశ్వర్లు, షేక్ హబీబ్, టేకుమట్లదుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కల్యాణం

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలో తొగర్రాయి గ్రామంలోని ప్రాచీన భ్రమరాంబా సమేత రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో మహా శివరాత్రి వేడుకలలో భాగంగా పార్వతీ పరమేశ్వర కళ్యాణం శనివారం రాత్రి అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి జరిగిన మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు అనంతరం స్వామివారిని, అమ్మవారిని కళ్యాణ మూర్తులుగా ముస్తాబు చేశారు. ముందుగా అమ్మవారిని పల్లకిలో, స్వామివారిని నంది వాహనం పైన వేంచింపజేసి దివిటీ ఉత్సవం, ఎదుర్కోళ్ళు కన్నుల పండుగగా జరిపారు. గ్రామస్తులందరూ దేవాలయం దగ్గరికి తరలివచ్చారు. కళ్యాణ మండపంలోకి చేరుకున్న స్వామివార్లకు వేదపండితుల మంత్రోచ్చారణతో గణపతి పూజా, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, కన్యాదానము, ప్రవర, జీలకర్ర బెల్లము, మాంగల్య ధారణ, తలంబ్రాలు వంటి వైదిక క్రతువులను జరిపారు. దేవాలయ అర్చకులు రెంటాల పుల్లేశ్వర శర్మ, వేదపండితులు కొంకపాక పురుషోత్తమ శర్మ, మహంకాళి రాకేశ్ శర్మ, ప్రవరాఖ్యశర్మ వేద మంత్రాలతో, వ్యాఖ్యానంతో కన్నుల పండువగా జరిపారు.స్వామివార్లకు నూతన పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను శ్రీనివాసరావు-మీనా, ఉపేందర్-సంగీత, వేణు-కృష్ణకుమారి, సత్యనారాయణ-సునీత, సందీప్-గాయత్రి, ప్రవరాఖ్య-భార్గవి దంపతులు అందజేశారు.గుండపునేని వెంకట సత్యనరాయణ, భరత్ కుటుంబ సభ్యులు స్వామివారికి వెండి శటారి, వెండి పళ్ళెం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ, దేవాలయ కమిటీ సభ్యులు నందుల శాస్త్రి, హనుమంతరావు, చిల్లా వేంకటేశ్వర్లు, నాగరాజు, నర్సయ్య, కోటేశ్వరరావు, మధు, కొండలు, యాదగిరి, రామారావు తదితరులు పాల్గొన్నారు.



మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన కేసీఆర్

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేశ్‌రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడే మిగులు బడ్జెట్ గల రాష్ట్రాన్ని కేసీఆర్ ప్రభుత్వం మార్చిందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు ఆదివారం తాను చేపట్టిన పాదయాత్ర 11వ రోజు ఆత్మకూరు ఎస్ ఏనుబాముల గ్రామాల్లో పర్యటించి పాదయాత్ర కొనసాగించారు. అధికారమే లక్ష్యంగా కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు.9 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో వికలాంగులు అనే కాకుండా, అన్ని వర్గాల ప్రజలు నిర్లక్ష్యానికి గురవుతున్నారన్నారు.నాలుగేండ్లుగా కొత్తగా రేషన్ కార్డులు, పెన్షన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లులేక నిరుపేదలు ఇబ్బదులు పడుతున్నారన్నారు.ఈ సందర్భంగా ఏనుబాముల గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు కలకోట్ల పార్వతమ్మ వికలాంగకుమారుడు శంభయ్యకు ఆయన ఆర్థికసాయం అందజేశారు.రమేశ్‌రెడ్డి వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆత్మకూరుఎస్‌లో అభిమానులు ,కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సీహెచ్.గోపాల్‌రెడ్డి, స్వామినాయుడు, కౌన్సిలర్ షఫీఉల్లా, దండా అరవింద్‌రెడ్డి, మల్సూర్, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లింగయ్య,మర్ల కర్నాకర్‌రెడ్డి,ఎస్‌కె.సైదులు, లక్ష్మీనర్సు,చంద్రయ్య షఫీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



గౌస్‌నగర్‌లో ఘనంగా శివపార్వతి కల్యాణం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలం గౌస్‌నగర్ గ్రామంలో శనివారం రాత్రి 12 గంటలకు శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు.అనంతరం గ్రామంలో పల్లకి సేవ నిర్వహించారు.ఆదివారం అన్నదానం, ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు.సుబ్రహ్మణ్యం శాస్త్రిచే శివపార్వతుల కల్యాణం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు నల్లమాసు బాలరాజుగౌడ్, భూషబోయిననర్సింహాయాదవ్, పాక జహంగీర్‌యాదవ్, రాగీరు బాలరాజుగౌడ్, రుక్కీ మహేందర్‌గౌడ్, కతి స్వాములు,నల్లమాస ప్రసాద్‌గౌడ్, రేచర్ల సంకరప్ప, భుసబోయిన చిననర్సింహ, పాక రాజుయాదవ్, కన్నెస్వాములు పాక మహేందర్‌యాదవ్, పద్మ ప్రశాంత్, ఈర్ల భాస్కర్, గడశందుల సాయి, రుకీ నిఖిల్, కొమ్ము ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని గణపవరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-06 పదవ తరగతిబ్యాచ్ ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దశాబ్దన్నర కాలం తర్వాత కలుసుకున్న బాల్య స్నేహితులు పాఠశాలలో నాటి స్మృతులను గుర్తు చేసుకున్నారు. వివిధ హోదాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు హోదాలను మరిచి బాల్యంలో స్నేహితులు మాదిరిగా ఒకరిని ఒకరు పిలుచుకుంటూ మనస్ఫూర్తిగా మాట్లాడారు. ఈ సందర్భంగా నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మోహన్‌రెడ్డి, ఎంఎల్ఎస్.రెడ్డి, పూర్వవిద్యార్థులు గద్దం రాంబాబు, సంపటం మురళీకృష్ణ, శంకర్, రవి, ఉపేందర్, సతీష్, చంద్రమణి, చంద్రశేఖర్, శ్రీలక్ష్మీ, వీరబాబు, శేఖర్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ



ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు 161 మంది గైర్హాజరు

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

జిల్లావ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు 161 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఉదయం 9 గంటల నుండి 12 వరకు నిర్వహించిన ప్రాక్టికల్ పరీక్షల్లో జనరల్ విద్యార్థులు 48, ఒకేషనల్ విద్యార్థులు 56 మొత్తం 104 మంది విద్యార్థులు గైర్హాజరవ్వగా మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించిన ప్రాక్టికల్ పరీక్షలకు జనరల్ 31 మంది, ఒకేషనల్ 26 మంది, మొత్తం 57 మంది విద్యార్థులు గైరుహాజరయ్యారు.

కొనసాగుతున్న దేహధారుద్య పరీక్షలు

నవతెలంగాణ-నల్లగొండ



జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో పోలీస్ కానిస్టేబుల్స్, ఎస్సై, దేహదారుఢ్య పరీక్షలను జిల్లా ఎస్పీ అపూర్వరావు పర్యవేక్షణలో ఆదివారం నాలుగో రోజు కొనసాగాయి. మొత్తం 1224 మంది అభ్యర్థులకు గాను, 1062 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరిలో 296 మంది అభ్యర్థులు (ఫిజికల్ టెస్టు) దేహదారుద్య పరీక్షలలో ఉత్తీర్ణత సాధించారు. 162 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు.

కంటికి 'అద్దాల' వెలుగు

- నల్లగొండ జిల్లాలో విశేష స్పందన
- 75 వైద్య బృందాలతో పరీక్షలు
- జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో విజయవంతంగా ముందుకు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

సర్వజనుల ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర సర్కారు కంటి వెలుగు పథకాన్ని తెచ్చింది. ఈపథకాన్ని జనవరి 19 నుంచి జూన్ 15 వరకు 100 రోజుల కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, పలు శాఖల అధికారులతో కలిసి శిబిరాల నిర్వహణకు ముందుగానే ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నారు. జిల్లాలోని 31 మండలాలలో 844 గ్రామపంచాయతీలు, 8 పురపాలికల్లో పరిధిలోని 182 వార్డుల్లో 18 ఏళ్ల పైబడిన వారు 7,90,000 మందికి కంటి పరీక్షలు చేయనున్నారు. నల్లగొండ జిల్లాలో జనవరి 19న కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించారు. పరీక్షలు చేసేందుకు 74 బృందాలు,ఒకటి బఫర్ బృందం తో కలిపి 75 బృందాల తో ఒక్కో బృందంలో 10మందిని ఏర్పాటు చేశారు. ప్రభుత్వం ఆదేశించిన మరుసటి రోజు నుండి జిల్లా వ్యాప్తంగా ప్రణాళికలు తయారు చేయడమే కాకుండా వాటిని అమలు చేయడం, నిరంతర పర్యవేక్షణ, రోజువారి సమీక్షలు, విశ్లేషణ, వీడియో కాన్ఫరెన్స్, సమావేశాలతో ఎప్పటికప్పుడు లోటుపాట్లు సవరించుకుంటూ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, వైద్య ఆరోగ్యశాఖతో పాటు అన్ని శాఖల అధికారులు పూర్తిస్థాయిలో కంటి వెలుగు నిర్వహణలో భాగస్వాములై కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళుతున్నారు. నేత్ర సంబంధిత వ్యాధులతో వచ్చిన వారికి అప్పటికప్పుడు పరీక్షలు నిర్వహిస్తున్నారు. కంటి జబ్బులతో బాధపడుతున్న వారికి ఉచితంగా మందుల పంపిణీతో పాటు, అవసరమైన వారికి రీడింగ్ అద్దాలు ఇస్తుండగా, ప్రెస్క్రిప్షన్ అద్దాలు అవసరమైన వారి ఆర్డర్ చేసి ఇవ్వడంతో పాటు వైద్య సలహాలు అందిస్తు ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాలను నమోదు చేస్తున్నారు.

దగ్గరిచూపు సమస్యలే అధికం...

జిల్లాలో అత్యధికంగా దగ్గరిచూపు కనిపించక ఇబ్బందిపడే వారే అధికంగా ఉన్నట్టు శిబిరాలలో నమోదవుతున్న లెక్కలు చెబుతున్నాయి. 40 ఏళ్ల వయస్సు పైబడిన చాలామందికి దగ్గర చూపు కనిపించడం లేదని శిబిరానికి వస్తున్నారు. ఇలాంటి వారికి తక్షణమే రీడింగ్ గ్లాసెస్ అందజేస్తున్నారు. ఇందులో జనవరి 19 నుండి ఫిబ్రవరి 17 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 1,99239 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఇందులో మహిళలు 1,02145 మంది, పురుషులు 97094 మంది ఉన్నారు. కంటి పరీక్షలు నిర్వహించి 31,840 మందికి రీడింగ్ గ్లాసులు పంపిణీ చేశారు. అలాగే ప్రిస్క్రిప్షన్ అద్దాలు 20,629 మందికి అవసరం కాగా వారికి తగిన విధంగా అద్దాలు తయారు చేయించి ఇవ్వనున్నారు. ఇప్పటికే 2,135 ప్రిస్క్రి ప్షన్ అద్దాలు జిల్లాకు రాగా



పంపిణీ చేయడం జరుగుతోంది. సాధారణ కంటి సమస్యలతో 89066 మంది ఉన్నారు. అందులో పురుషులు 45241, మహిళలు 44056 మంది ఉన్నారు. కాటరాక్ట్ 24,171 మందికి ఉండగా అందులో పురు షులు11,753,మహిళలు12,517 మంది ఉన్నారు. కార్నియా 2,414 మంది ఉండగా పురుషులు 1,290,మహిళలు1137 ఉన్నారు. మెల్లకన్ను 669 మందిలో పురుషులు 322, మహిళలు 347 పేటరీజియం 13,391 మందిలో పురుషులు 6,049, మహిళలు 7,342 వక్రీభవన లోపం 51,393 మందిలో పురుషులు24,862, మహిళలు 26,531 మంది సమస్యలతో బాధపడుతున్నారు. ఇవి కాకుండా కంటి సమస్యలతో వస్తున్న 89,560 మందికి చుక్కల మందులతో పాటు విటమిన్ ఏ, డీ, బీకాంప్లెక్స్ టాబ్లెట్లు పంపిణీ చేస్తున్నారు. 50 ఏళ్ల పైబడిన వారు అత్యధికంగా మోతబిందు (కాటరాక్ట్) సమస్యతో బాధపడుతున్నారు. శస్త్ర చికిత్స అవసరమైన వారికి చికిత్స చేసే సమయాన్ని చరవాణి ద్వారా సమాచారం చేరవేరుస్తామని చెబుతున్నారు. ఇదివరకే శస్త్ర చికిత్స పూర్తయి ఇతర సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్యులు సలహాలు, సూచనలు అందజేస్తున్నారు.

75బృందాలతో కంటి వైద్య శిబిరాలు...

75 మందితో కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. కంటి శిబిరానికి వచ్చిన ప్రతి వ్యక్తి వివరాలను డీఈవో, ఏఎన్ఎంలు ట్యాబ్ ద్వారా ఎప్పటికప్పుడు డేటా నమోదు చేస్తున్నారు. దూరదృష్టి, దగ్గరి దృష్టికి సంబంధించిన పరీక్షలు చేస్తున్నారు. కంట్లో శుక్లాలు ఉన్నాయా? ఇన్ఫెక్షన్లు ఉన్నాయా? అనే విషయాలను పరిశీలిస్తున్నారు. ఒకవేళ శుక్లాలు ఉంటే ఆప్టోమెట్రిస్ట్ ఆధ్వర్యంలో కంప్యూటరైజ్డ్ పరీక్షలు చేస్తున్నారు. సాధారణ దృష్టి లోపాలను గుర్తిస్తే అక్కడికక్కడే రీడింగ్ గ్లాసెస్ ఇస్తున్నారు. ముందస్తుగానే 51,249 కంటి అద్దాలు సిద్ధం చేసి పెట్టడంతో ఎక్కడా అద్దాలు, మందుల కొరత రావడం లేదు.

ఒక్కో శిబిరంలో రోజుకు సుమారు 120 నుంచి 150 మంది...

పురపాలిక వార్డులలో, గ్రామపంచాయతీల్లో ఏర్పాటు చేసిన కంటి శిబిరాలకు స్థానికుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఉదయం పూట పురుషులు, మధ్యాహ్నం నుంచి మహిళలు అధికంగా శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకుంటున్నారు. ఒక్కో శిబిరంలో రోజుకు 120 నుంచి 150 మంది పరీక్షల కోసం వస్తున్నారు. శని, ఆదివారం సెలవు దినం కావడంతో సోమవారం రద్దీ అధికంగా ఉంటుంది.

కంటి వెలుగు శిబిరానికి విశేష స్పందన..

కంటి వెలుగు శిబిరాలకు విశేష స్పందన వస్తుంది. అన్ని వర్గాల ప్రజలకు పరీక్షలు చేస్తుండగా, జనసమూహం కనిపిస్తున్నది. ప్రజలు పెద్దసంఖ్యలో తరలివస్తున్నారు. రూపాయి ఖర్చు లేకుండా కంటి పరీక్షలు చేసి, అవసరమైన వారికి మందులు, కళ్లద్దాలు ఇస్తుండడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. డబ్బులు లేక దవాఖానకు వెళ్లలేదని కొందరు, కుటుంబసభ్యులు పట్టించుకోక చూపించుకోలేదని మరికొందరు చెబుతున్నారు. కానీ, ఇప్పుడు తమ ఊరికే వచ్చి ఉచితంగా పరీక్షలు చేస్తుండడంతో సంతోషపడుతున్నారు.

కలెక్టరేట్‌లో ప్రత్యేక శిబిరం...

తీరిక సమయం లేకుండా బిజీగా ఉండే ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రారంభించారు. జిల్లా కలెక్టరేట్‌లోని వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు, సిబ్బందికి దూర ప్రాంతాలకు వెళ్లి పరీక్షలు చేయించుకునే వీలు ఉండదు. వారిని ఉద్దేశించి ప్రత్యేకంగా కలెక్టరేట్‌లోనే కంటి పరీక్షలు చేయించుకునే విధంగా శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

శిబిరం ఏర్పాటు చేయడం ఎంతో ఉపయోగకరం

ఎస్‌పీ.రాజ్ కుమార్ (జిల్లా గిరిజన అభివృద్ధిశాఖ అధికారి)



కలెక్టరేట్‌లో శిబిరం ఏర్పాటు చేయండం ఎంతో ఉపయోగకరం. 40 సంవత్సరాలు దాటిన తర్వాత సమయం దొరకక, చూపించుకుందాంలే అని దాట వేస్తూ ఇబ్బంది పడే అధికారులు, సిబ్బంది ఎంతోమంది ఉంటారు. 40 సంవత్సరాలు దాటిన తర్వాత కంటి సమస్యలు సర్వసాధారణం. కలెక్టరేట్‌లో కంటి వెలుగు శిబిరం ఏర్పాటు చేయడం వల్ల ప్రతి ఒక్కరికి ఉపయోగకరం. సిబ్బంది అందరూ వారి విధులతో పాటు కంటి పరీక్షలు చేయించుకుంటున్నారు. ఒక్కొక్క డిపార్ట్మెంట్‌కు వేరువేరుగా సమయాన్ని కేటాయించారు.

ప్రజల కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండానే

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చండూరు

ప్రజల కోసం నిరంతరం పోరాడేది ఎర్ర జెండానే అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. ఆదివారం సీపీఐ(ఎం) చండూరు మండల కమిటీ సమావేశం చిట్టిమల్ల లింగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఫిబ్రవరి 26, 27తేదీలలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అన్ని మండల కేంద్రాలలో నిరసన కార్యక్రమం చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈనెల 25 వరకు పార్టీ సభ్యత్వం పూర్తి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో సామాన్య ప్రజలపైభారం మోపిందని తెలిపారు.



మిర్యాలగూడలో మార్చి ఒకటి, రెండు, మూడులో జరగనున్న గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మొగుదాల వెంకటేశం, మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయగౌడ్, మండల కమిటీ సభ్యులు గౌసియా బేగం, కొత్తపల్లి నరసింహ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన కార్మికులకు 'డబుల్' ఇండ్లు ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ.సలీం



నవతెలంగాణ-నల్లగొండ

జీవనోపాధి కోసం పట్టణానికి వలస వచ్చి అద్దె ఇండ్లలో నివాసం ఉంటూ అర్హత కలిగిన కార్మికులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ.సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ కమ్మరి వడ్రంగి కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నల్లగొండ పట్టణ కమిటీ సమావేశం జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్మాణం పూర్తయిన ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలని నిర్ణయించినందున అందులో అర్హత కలిగిన కమ్మరి, వడ్రంగి కార్మికులందరూ మార్చి 3న తహసీల్దార్‌కి దరఖాస్తు చేసుకున్నారని, వారికి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. పట్టణంలో వేలాదిమంది అర్హత కలిగిన పేదలు ఉన్నారని, వారికి భూమి ప్రభుత్వం కొనుగోలు చేసి 120 గజాల చొప్పున పంపిణీ చేసి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని పేర్కొన్నారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా కార్పెంటర్ వర్కర్ల కూలి రేట్లు పెరగాల్సి ఉందని అందుకోసం మార్చి 1న కమ్మరి వడ్రంగి కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ పట్టణ జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. యూనియన్ పట్టణ అధ్యక్షుడు సెలవు సైదాచారి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి దాసోజు ప్రభుచారి, సోమయాచారి, జనార్ధనచారి, సురేష్, శ్రీనివాసచారి, ఆంజనేయులు, వెంకన్న, నరసింహచారి తదితరులు పాల్గొన్నారు.

'లాంగ్వేజ్ పండితులపై సస్పెన్షన్ ఎత్తివేయాలి'

నవతెలంగాణ-నల్లగొండ

లాంగ్వేజ్ పండితులపై సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని టీఎస్ యూటీఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ళ వెంకటేశం ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. సంవత్సరాల తరబడి ప్రమోషన్ లేకపోయినా, అలవెన్సులు ఇవ్వకపోయినా, జీతం పెరగకపోయినా హయ్యర్ క్లాసెస్ బోధిస్తున్న భాషా పండితులకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్లో తమ పదోన్నతుల అంశం లేకపోవడంతో ఆవేదనకు గురైన భాషా పండితులు మా జాబ్ చార్ట్‌లో లేని హైయర్ క్లాస్ బోధన చేయబోమని ఇచ్చిన పిలుపు నిరసన మాత్రమే అని పేర్కొన్నారు. దాన్ని బూచిగా చూపిస్తూ రంగారెడ్డి, సంగారెడ్డి విద్యాధికారులు భాషా పండితులపై సస్పెన్షన్ వేటు వేయడం అన్యాయమని తెలిపారు. వేసిన సస్పెన్షన్ వేటు వెంటనే తొలగించాలని, పదోన్నతులపై ఉన్న కేసును ప్రభుత్వం కల్పించుకొని వేకెట్ చేయించి ఈ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్లోనే పండితులకు సైతం పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్

- శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నవతెలంగాణ-దేవరకొండ

గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ అని, గిరిజన జాతి ఐక్యత కోసం, అభివృద్ధి కోసం, సన్మార్గంలో నడవాలని సూచించిన సంత్ సేవాలాల్ బోధనలను ఆదర్శంగా తీసుకోవాలని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం స్థానిక బంజారా భవనంలో శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ఉత్సవాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకుముందు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక బంజారా భవనం నుండి బస్టాండ్ వరకు నిర్వహించిన ర్యాలీలో వారు పాల్గొన్నారు. అనంతరం సేవాలాల్ చిత్రపటానికి పూలమాలు వేసే నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటును సమావేశంలో వారు మాట్లాడుతూ యావత్ భారతదేశం గర్వించదగ్గ ఆధ్యాత్మికవేత్త సేవలాల్ మహారాజ్ అని ఆయన సేవలను కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని కులాలు,



మతాలను, సమానంగా గౌరవిస్తూ సాంప్రదాయాలను, ఆచారాలను, కాపాడుతుందన్నారు. నియోజకవర్గంలో 80 తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు కేతావత్ లక్ష్మణ్ నాయక్ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఆర్డీవో లీల, మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ, ఎంపీపీలు నల్లగాసు జాన్‌యాదవ్, మాధవరం సునీత జనార్ధన్‌రావు, వీ.ప్రతాపరెడ్డి, జెడ్పీటీసీలు మాధవరం దేవేందర్‌రావు, కేతావత్ బాలునాయక్, రమావత్ పవిత్ర, కార్యదర్శి శంకర్, కే. చందర్, నేనావత్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

'తెలంగాణ గిరిజన సంఘం మహాసభలను విజయవంతం చేయండి'



నవతెలంగాణ-హలియా

మార్చి ఒకటి రెండు, మూడు తేదీలలో నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించే తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మూడో మహాసభలను విజయవంతం చేయాలని ఆహ్వాన సంఘం విశిష్ట అతిథి, నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్, ఆ సంఘం జిల్లా కార్యదర్శి కొర్ర శంకర్‌నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కేతావత్ భిక్షానాయక్, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ నరేష్‌నాయక్, కౌన్సిలర్ ప్రసాద్‌నాయక్, డాక్టర్ పాండునాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానికంగా తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మూడో మహాసభల ఆహ్వాన సంఘం కరపత్రాలను వారు ఆవిష్కరించి మట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు పోడు భూముల పట్టాలు ఇస్తున్నదని,10 శాతం రిజర్వేషన్ ఇచ్చిందని, గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటుచేసి అభివృద్ధి చేస్తున్నాదన్నారు. త్వరలోనే నెల్లికల్ లిఫ్ట్, డి-8,9 కాల్వ పనులు పూర్తి అవుతాయని తెలిపారు. గిరిజనుల మిగిలిన సమస్యలు కూడా పరిష్కారం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. గిరిజన సమస్యలపై నిరంతరం పోరాడే తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మూడో మహాసభ జయప్రదం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మంగతా నాయక్, గిరిజన సంఘం జిల్లా నాయకులు మేరావత్ ముని నాయక్, బాలాజీ నాయక్, సక్రు నాయక్, రమేష్ నాయక్, జవహర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఎల్‌ఓసీ అందజేత

నవతెలంగాణ-చండూర్

మండలంలోని నేర్మట గ్రామానికి చెందిన ఈరటి దీక్షిత్ (విద్యార్థి) గత కొద్ది రోజులుగా బ్రెయిన్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఉండటంతో 1,50,000 సీఎం సహాయనిధి చెక్కును ఆదివారం తన నివాసంలో బాధితునికి మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేద ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అఖిలభారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు అయోధ్య యాదవ్, అఖిలభారత యాదవ సంఘం నాంపల్లి మండల అధ్యక్షుడు మేకల వెంకటేష్ యాదవ్, బాధితుని కుటుంబ సభ్యులు ఈరటి రాము, ఈరటి లక్ష్మణ్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే చిరుమర్తి పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బచ్చుపల్లి కృష్ణరావు గుండె పోటుతో మృతి చెందారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

చీటింగ్ కేసులో నిందితుడి అరెస్ట్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని డబ్బులు దండుకున్న వ్యక్తిని చీటింగ్ కేసులో అరెస్ట్ చేసి కోర్టుకి రిమాండ్‌కి తరలించినట్లు టూ టౌన్ సీఐ సురేష్ ఆదివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరు పాడుకి చెందిన భూక్యా మంగు లాల్ తాను రైల్వే ఉద్యోగినని చాలా మందికి ప్రభుత్వ ఉద్యోగాలిప్పించినట్లు నమ్మ బలికి పట్టణంలోని ప్రకాష్ నగర్‌కి చెందిన లీల వద్ద రూ. 24లక్షలు, అనిత వద్ద 8లక్షలు నగదు తీసుకున్నట్లు పేర్కొన్నారు. వీరితో పాటు మరో 6 గురి వద్ద ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి డబ్బులు తీసుకున్నడని తెలిపారు. బాధితుల పిర్యాదు మేరకు డీఎస్పీ వెంకట గిరి ఆధ్వర్యంలో విచారణ చేసి ఈ నెల 18న మిర్యాలగూడ బస్టాండ్‌లో నిందితుణ్ణి అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఇతనిపై పలు స్టేషన్‌లలో చీటింగ్ కేసులు నమోదు అయినట్లు తెలిపారు.

సినీ హీరో సోనుసూద్‌కు సన్మానం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

కరోనా కష్టకాలంలో సినీ హీరో సోనుసూద్ ప్రజలకు అందించిన సేవలను



అభినందిస్తూ నేస్తం సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం రాత్రి హైదరాబాదులో సినీ హీరో సోనుసూద్‌కు కలిసి పూలే జాతీయ సేవా పురస్కారం అందజేసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేస్తం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ టీజీ.లింగంగౌడ్, నేస్తం మహిళా ప్రెసిడెంట్, సెల్ఫ్ డిఫెన్స్ షీ టీం కోచ్ లక్ష్మి సామ్రాజ్యం పాల్గొన్నారు.

చకిలం శ్రీనివాసరావు ఆశయ సాధన కోసం కృషి చేయాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అనిల్‌కుమార్

నవతెలంగాణ-నల్లగొండ

చకిలం శ్రీనివాసరావు ఆశయ సాధన కోసం కృషి చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చకిలం అనిల్ కుమార్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే, ఎంపీ చకిలం శ్రీనివాసరావు శతజయంతి సందర్భంగా డాక్టర్ సీహెచ్. ఫణికుమార్ ఆధ్వర్యంలో ఆదివారం చకిలం శ్రీనివాస్‌రావు నివాసంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలన్న కోరిక చకిలం శ్రీనివాసరావుకు ఉండేదని అందుకు అనుగుణంగానే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈనెల 20న నల్లగొండ పట్టణంలోని రామగిరి సెంటర్లో నిర్వహించనున్న చకిలం శ్రీనివాసరావు శత జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా



సుమారు 500 మంది ప్రజలకు ఉచిత వైద్య శిబిరంతో పాటు బీపీ, షుగర్, థైరాయిడ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీరంశెట్టి రమేష్, అక్కినేపల్లి నరసింహారావు, సయ్యద్ ఫిరోజ్, పల్లె రంజిత్‌కుమార్, కొండల్‌రావు, వట్టికోటి బిక్షం, యాదగిరిరావు, సీహెచ్ చైతన్యకుమార్, ఎస్‌కే.లతీఫ్, ఇందిరా, రవి, చకిలం అనిల్‌కుమార్, సోషల్ మీడియా ఇన్‌చార్జి యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన పలు కుటుంబాలను బీఆర్ఎస్ నాయకులు బచ్చుపల్లి గంగాధర్‌రావు ఆదివారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. గ్రామానికి చెందిన చింతామల్ల భాస్కర్ అకాల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. పదివేలు, అనారోగ్యంతో బాధపడుతున్న మాగి పెద్ద మల్లయ్యకు రూ. 5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట మత్స్యసంఘం కోశాధికారి మంగినపల్లి వెంకటయ్య , నాయకులు బెజవాడ లక్ష్మీనారాయణ, కోటగిరి రాధాకృష్ణ, జిల్లా ప్రవీణ్, పుట్ట రాజు, బుడిగె మాహేష్, జిల్లా సంపత్, చింతమళ్ళ నరేష్, కోటగిరి నాగరాజు, పుట్ట సందీప్, పోతుల వెంకన్న, కుర్ర వీరయ్య, తాడ్వాయి సంపత్, కొప్పు సందీప్, యశ్వంత్, శివ, బీజీఆర్ సైన్యం ప్రతినిధులు ఉన్నారు.

మనువరాలు పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మనవరాలు లక్ష్మీ సుధా పుట్టినరోజు వేడుకలను ఆదివారం మండల పరిధిలో చెరువుగట్టులో గల శ్రీ పార్వతి జడ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ ప్రత్యేక పూజలు చేసి ఆమెకు ఆశీర్వచనం చేశారు.

సీసీరోడ్డునిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-డిండి

డిండి గ్రామ పంచాయతీ పరిధిలో గల ఏడవ వార్డ్ మందులవాడలో ఎంజీఎస్ఆర్ఈజీఎస్ నిధులతో 15లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను స్థానిక ఉపసర్పంచ్ నూకం వెంకటేష్, బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల కాశన్న, గిరామోని శ్రీనివాస్, బాధమోని శ్రీనివాస్‌గౌడ్, ఎంఎ.కలీం, పొలం ఈశ్వర్ , గుర్రం సురేష్, ఎండీ. నిరంజన్, మూడవత్ కృష్ణ, సింగజోగి పోషాలు, సింగజోగి చెన్నయ్య, ఎదుర్ల ఆనంద్, బాసిత్, నూకం లాలు, ఒంటెద్దు విజయ్, సింగజోగి వెంకటేష్, పుట్ట తిరుపతి, కాసం నరేందర్, సింగజోగి సురేష్, ఒంటెద్దు శ్రీకాంత్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణసంస్కృతికి అద్దం పడుతున్న జాతరలు

నవతెలంగాణ-పెద్దవూర



జాతరులు గ్రామీణ సంస్కృతికి అద్దం పడతాయని ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం చింతపల్లి గ్రామంలో వెలసిన తెలంగాణ తొలి దళిత కవి దున్న ఇద్దాసు జాతర సందర్భంగా నిర్వహించిన తెలుగు రాష్ట్రస్థాయి ఎద్దుల పోటీల ముగింపు కార్యక్రమంలో పాల్గొని న్యూకేటగిరి విభాగంలో జరిగిన పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రథమ బహుమతి పల్నాడు జిల్లాకు చెందిన కటికం వెంకటేశ్వర్లు ఎడ్లు ప్రదమ బహుమతి రూ.50,000 లు, పల్నాడు జిల్లా బండి సాహితీ శ్రవణ్ ఎడ్లు రెండవ బహుమతి 40000 లు, మూడు నాలుగు బహుమతులు ప్రకాశం జిల్లా దర్శి మండలానికి చెందిన గానుగబండి రాజశేఖర్ రెడ్డి, పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం అనుపాలెంకు చెందిన రైతుల ఎడ్లు సమానంగా లాగి మూడు, నాలుగు బహుమతులు రూ.50,000 సంయుక్తంగా గెలుచుకున్నారు. ప్రకాశం జిల్లా దర్శి మండళానికి చెందిన గానుగబండి రాజశేఖర్ రెండవ జతకు ఐదవ బహుమతి 10,000 ప్రైజ్ మనీ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రతి ఏటా నిర్వహించే జాతరలు గ్రామీణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పడతాయని అన్నారు కుల మత వర్గాలకు పార్టీలకు అతీతంగా గ్రామీణ ప్రాంతంలో జాతర్లు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్ రెడ్డి, రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు మన్నె రంజిత్ యాదవ్, వైస్ ఎంపీపీ ఎడవల్లి దిలీప్ రెడ్డి, స్థానిక సర్పంచ్ సుంకిరెడ్డి ప్రభావతి సంజీవరెడ్డి, ఎంపీటీసీ జ్యోతికృష్ణ, అబ్బాస్ ఎడ్యుకేషనల్ చైర్మెన్ ఎస్‌కే.అబ్బాస్, ఉప సర్పంచ్ కంసాని భారతి కొండలు, తిరుమలగిరి మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పుట్లూరి రాజశేఖర్ రెడ్డి, సర్పంచులు దండ మనోహర్ రెడ్డి, నడ్డి లింగయ్య, బీఆర్ఎస్ నాయకులు మిట్టపల్లి శ్రీనివాస్, నాగేండ్ల కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకోవాలి



నవతెలంగాణ-కేతపల్లి

విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని, కుతూహలాన్ని పెంచేందుకు కృషి చేయాలని ఫిజిక్స్ లెక్చరర్ కే.ప్రభాత్ అన్నారు. ఆదివారం మండలంలోని బండపాలెం గ్రామంలో జ్ఞానాదర్శ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 28 సైన్స్ డేను జయప్రదం చేయాలని క్విజ్ పోటీలు నిర్వహించారు. క్విజ్ పోటీలు సీవీ. రామన్, ఐన్‌స్టీన్, మేరీ క్యూరీ, డార్విన్ టీంల మధ్య పోటాపోటీగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రభాత్ మాట్లాడుతూ సైన్స్‌లోని అద్భుతాలు విద్యార్థి దశ నుంచే తెలుసుకోవాలని, అందుకు ఇలాంటి పోటీలు ఉపయోగపడ్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్. నాగయ్య, విక్రం, రవి వర్మ, ఉపేందర్, వీరేశ్, లోకేష్, లిఖిత, భరత్, సాయిచరణ్, వర్షిత్, హర్షిత్ పాల్గొన్నారు.

కడారి చంద్రారెడ్డికి మంత్రి జగదీశ్‌రెడ్డి నివాళులు

నవతెలంగాణ-నాగారం

నాగారం మండలం కేంద్రానికి చెందిన కడారి చంద్రారెడ్డి అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి కడారి చంద్రారెడ్డి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అయన మాట్లాడుతు చంద్రారెడ్డి మృతి పార్టీకి తీరని లోటన్నారు. అయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వారిలో సూర్యాపేట జెడ్పీటీసీ జీడీ. బిక్షం, తిరుమలగిరి మార్కెట్ మాజీ వైస్ చైర్మెన్ గుండగాని అంబయ్యగౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు దోమల బాల మల్లుయాదవ్, మాజీ సర్పంచ్ చిప్పలపల్లి రాములు, గ్రామశాఖ అధ్యక్షులు ఎలుక సైదులు, కూరవెంకన్న, అనంతుల సత్తయ్య, సూరిబాబు, ముకుందారెడ్డి, పాశం మధుసూదన్‌రెడ్డి, బాలస్వామి ఉపేందర్, మురళి, పండు తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-గరిడేపల్లి

మండల పరిధిలోని పోనుగోడు గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన కోండి నగేష్ కుటుంబానికి తనతో 2004-05 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన మిత్రులందరూ కలిసి రూ.35 వేల ఆర్థిక సాయాన్ని ఆదివారం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో అండగా ఉంటేనే స్నేహానికి అర్థమన్నారు. ఈ కార్యక్రమంలో మిడిశనమెట్ల నగేష్, కారింగుల రామనాథం, సట్టు మధు, రేఖ నాగరాజు, పిట్టల హరిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.





నూతన విద్యార్థుల ఆహ్వానదినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-నూతనకల్

పవన్ ఎంపీహెచ్ఎ (ఎం) ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ సూర్యాపేట, సమతాపారా మెడికల్ కాలేజీ నూతనకల్ సంయుక్తంగా శ్రీ మాతా జనరల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నూతన విద్యార్థుల ఆహ్వాన దినోత్సవ వేడుకలను ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ల చైర్మెన్ షేక్ నాగుల్‌మీరా అధ్యక్షత వహించిన ఈ వేడుకలో విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి బందు కృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలో పారామెడికల్ కళాశాలను స్థాపించి ఎందరో పారామెడికల్ సహాయకులను తయారుచేసి స్వల్ప కాలంలో జీవితానికి మార్గదర్శనం చేసే కోర్సులను అందించడం అభినంద నీయమన్నారు. విద్యార్థులు శ్రద్ధాసక్తులతో క్రమశిక్షణ కలిగి మంచి పౌరులుగా ఎదిగి భావితరాలకు మార్గదర్శకులు కావాలని కోరారు.ఈ సందర్భంగా నాగుల్‌మీరా మాతృమూర్తి షేక్ ఖాసీమ్ బీని, అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ షేక్ సజ్జు నాగుల్‌మీరా,లయన్స్ క్లబ్ మండల అధ్యక్షులు సాబాది వెంకటొరెడ్డి, పొదిలవెంకటయ్య, జటంగి కృష్ణ, బత్తుల విజయ్‌కుమార్, సందెనబోయిన శ్రీనివాస్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం చెందిన ఘటన శనివారం రాత్రి మండలపరిధిలోని బోరింగ్‌తండా సమీపంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తతండాకు చెందిన గుగులోతు గుగులోతు హరిసింగ్, బీబీలకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. చిన్న కుమారుడు గుగులోత్ పవన్(24) డ్రైవర్, ప్లంబర్‌గా పని చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు.మహాశివరాత్రి పురస్కరించుకొని పిల్లల మర్రిలోని శివాలయంలో దైవదర్శనం చేసుకొని శనివారం రాత్రి ఇంటికి బయల్దేరాడు.సూర్యాపేట నుండి కొత్తతండాకు పవన్ తన బైక్ పై వస్తుండగా అదే సమయంలో నూతనకల్ నుంచి సూర్యాపేట వైపుకు వెళ్తున్న లారీ అతి వేగంగా ఢీకొట్టడంతో పవన్ అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటనాస్థలాన్ని హెడ్‌కానిస్టేబుల్ దానియల్ చేరుకొని పరిశీలించారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేటకు తరలించారు. మృతుని తండ్రి హరిసింగ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



క్రీడాపోటీలు నిర్వహించడం అభినందనీయం

- ఎంపీపీ నెమ్మాది భిక్షం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు. మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ త్రికుటేశ్వర ఆలయ మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు కమిటీ ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లాస్థాయి క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలలో క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా భావించాలని, రానున్న రోజుల్లో జిల్లాను క్రీడారంగంలో ప్రథమ రంగంలో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాయిలి లక్ష్మీశ్రీనివాస్, ఉత్సవ కమిటీ చైర్మెన్ సంకరమద్ది నిరంజన్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులు సంకరమద్ది శ్రవణ్‌రెడ్డి, కొండ జానకిరాములు, పీఎసీఎస్ చైర్మెన్ నాతాల జానకిరాంరెడ్డి, అనంతుల శ్రీను, మీసాల దేవయ్య, మురళి, ఉత్సవ కమిటీ సభ్యులు గణేష్, ఒగ్గు సతీష్, మచ్చ బక్కయ్య, ఏపూరి నగేష్, మీసాల నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.



నాన్న ఒక బలమైన నమ్మకం

నవతెలంగాణ-సూర్యాపేట

నాన్న అనే పదం ఒక బలమైన నమ్మకం అని, ఆ నమ్మకమే తనను జీవితంలో ఉన్నతంగా నిలబెట్టిందని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు.తన తండ్రి రిటైర్డ్ మున్సిపల్ ఆర్ఐ అనుములపూరి నర్సయ్య జ్ఞాపకార్థం పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో అపోలో డయాగ్నస్టిక్ సెంటర్ సహకారంతో ఆదివారం స్థానిక అంతటి విజయ్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన షుగర్ కొలెస్ట్రాల్ ఉచిత వైద్య పరీక్షలను ఆమె ప్రారంభించి మాట్లాడారు.నాన్న గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుందని చెప్పారు.నలుగురు ఆడపిల్లలమైనప్పటికీ మగపిల్లల్లా పెంచారని గుర్తు చేసుకున్నారు.చిన్ననాటి నుంచే సమాజంపై అవగాహన కల్పించి తాము జీవితంలో ఉన్నతంగా నిలబడేలా తీర్చిదిద్దిన నాన్న రుణం తీర్చుకోలేనిదని కొనియాడారు.తనకు చైర్‌పర్సన్ పదవి ఇచ్చిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సహకారంతో నాన్న అందించిన స్ఫూర్తితో బాధ్యతలు విజయవంతంగా నిర్వర్తిస్తున్నానని తెలిపారు.తనది పేదల వార్డు కావడంతో చిన్న చిన్న ఆరోగ్య సమస్యలను ప్రజలు నిర్లక్ష్యం చేస్తారని, ఈ పరీక్షలతో పేద ప్రజలకు ఎంతో మేలు చేసిన వారయ్యారన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యమని ,ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించగలుగుతామని ప్రతిఒక్కరూ ఆరోగ్య పరీక్షలను చేయించుకుని సరైన వైద్యం తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు అప్పం శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ పెండెం చంద్రశేఖర్, లయన్స్ క్లబ్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ రమేష్‌చంద్ర, పద్మశాలి సంఘం యువజన అధ్యక్షులు మిట్టకోల యుగంధర్, బీఆర్ఎస్ నాయకులు కడారి సతీష్‌యాదవ్, బోల్లెద్దు దశరథ, బొలిశెట్టిమధు, పద్మశాలి సంఘం నాయకులు దూలం నగేష్, రేణబాబు, పున్నవెంకన్న, జగదీష్, కొంగరి ఉపేందర్, అపోలో డయాగ్నస్టిక్స్ సెంటర్ నిర్వాహకులు రాపోలు సంతోష్, గంజి రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

కోర్టులో సమస్యల పరిష్కారానికి కృషి

- హైకోర్టు న్యాయమూర్తి డాక్టర్ రాధారాణి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్ నగర్ కోర్టులో మౌలిక వసతుల కల్పనకు, ఖాళీ పోస్టుల భర్తీ చేయటం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి సూర్యాపేట జిల్లా పోర్టు పోలియో జడ్జి డాక్టర్ రాధా రాణి అన్నారు. ఆదివారం ఆమె కోర్టును పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ హుజూర్‌నగర్‌కు మంజూరైన జిల్లా అదనపు న్యాయస్థానం ప్రారంభించడానికి స్థానిక బార్ అసోసియేషన్ చేసిన కృషిని ప్రత్యేకంగా అభినందించారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఈ విషయాన్ని విన్నవించి నూతన కోర్టు ప్రారంభోత్సవ తేదీని త్వరలో ప్రకటిస్తామన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రామిరెడ్డి మాట్లాడుతూ కోర్టులో ఉన్న సమస్యలను హైకోర్టు న్యాయమూర్తి దృష్టికి తీసుకువచ్చారు. మేళ్లచెరువు, చింతలపాలెం మండలాలు హుజూర్‌నగర్‌కు సమీపంలో ఉన్నందున హుజూర్ నగర్ కోర్టు పరిధిలో ఉంచాలన్నారు. ఈ మండలాలు హుజూర్నగర్ కోర్టుకు కేటాయిస్తూ ప్రభుత్వం గతంలో ఇచ్చిన గెజిట్ విడుదల గురించి న్యాయమూర్తికి తెలిపారు. అనంతరం స్థానిక ఖైదీల యోగక్షేమాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి గౌతమ్ ప్రసాద్, సీనియర్ సివిల్ జడ్జి శ్యామ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సామల రామిరెడ్డి, జక్కుల నాగేశ్వరరావు, న్యాయవాదులు కాలువ శ్రీనివాసరావు, అంబటి శ్రీనివాసరెడ్డి, నట్టే సత్యనారాయణ, కుక్కడపు బాలకృష్ణ, మీసాల అంజయ్య, యాదగిరి, ప్రవీణ్ రమణారెడ్డి, కృష్ణయ్య, రేణుకాదేవి, రమాదేవి, ప్రదీప్తి, దీపిక, ఏజీపీ గోపాలకృష్ణమూర్తి, ఆర్డీవో వెంక రెడ్డి, డీఎస్పీ వెంకటేశ్వర్‌రెడ్డి సీఐ రామలింగారెడ్డి, ఎస్సై వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

కోర్టులో సమస్యలను పరిష్కరించేందుకు కృషి



కోదాడలో...

కోదాడరూరల్ :స్థానిక కోర్టులో సమస్యల పరిష్కారానికి, నూతన భవన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయడంతో పాటు అర్హత కలిగిన డిమాండ్లను నెరవేర్చేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హైకోర్టు జడ్జి, జిల్లా పోర్ట్ ఫోలియో జడ్జి రాధారాణి హామీ ఇచ్చారు. పోర్ట్ ఫోలియో జడ్జిగా నియమితులైన సందర్భంగా ఇటీవల కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆమెను కలిసి కోర్టును సందర్శించాలని కోరారు. వారి విజ్ఞప్తి మేరకు ఆమె ఆదివారం కోదాడ కోర్టును సందర్శించారు. ఈ సందర్భంగా కోర్టు పరిసరాలు, పాత కోర్టు స్థలం, బార్ అసోసియేషన్ రూం, న్యాయమూర్తుల నివాస భవనాలు నిర్మాణానికి కేటాయించిన స్థలాలను పరిశీలించారు. ఈ క్రమంలో న్యాయవాదులు తమ సమస్యలను ఆమెకు వివరించారు. కోర్టు భవనం నిర్మాణానికి నిధులు రాకపోవడంతో సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆమె దృష్టికి తీసుకువచ్చారు. సబ్ కోర్టు ఏర్పాటు కాక న్యాయవాదులు, కక్షిదారులు ఇబ్బందులు పడుతున్నారని ఆమెకు వివరించారు. గతంలో మాదిరిగా మెళ్లచేరువు కోర్టు పరిధిని తిరిగి తమ కోర్టు పరిధిలోకి తీసుకు రావాలని కోరారు. నూతన కోర్టు నిర్మాణానికి వీలైనంత త్వరగా నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి స్పందించి జడ్జి మాట్లాడుతూ హై కోర్ట్ పరిధిలో ఉన్న అంశాలను పరిశీలించి వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం జడ్జి రాధారాణిను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు, మహిళా న్యాయవాదులు, పలువురు న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రిన్సిపల్ జడ్జి గౌతమ్ ప్రసాద్, కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యామ్ సుందర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవబ త్తిని నాగార్జునరావు, ఉపాధ్యక్షుడు షేక్ అబ్దుల్ రహీమ్, ప్రధాన కార్యదర్శి సిలివెరు వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాదులు ఎలక సుధాకర్‌రెడ్డి, ఎస్ఆర్‌కే.మూర్తి, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, మేకల వెంకట్రావు, పలువురు జూనియర్ న్యాయవాదులు, పోలీసు, అధికారులు, సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో...

పనులు పూర్తయ్యే వరకు బాధ్యత వహిస్తా

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్



ఈద్గా ప్రహరీ పూర్తయ్యే వరకు తనే బాధ్యత వహిస్తానని, మౌలిక సదుపాయాలు కూడా కల్పించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం పట్టణ పరిధిలోని సాలార్జంగ్‌పేటలో రూ.20 లక్షల వ్యయంతో చేపట్టిన ఈద్గా ఆధునీకరణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు. మైనార్టీల జీవన ప్రమాణాలను పెంచేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తూ కృషి చేస్తుందన్నారు. పూర్వ కాలం నుండి ఎంతో చరిత్ర కలిగిన ఉన్న మసీదులు శిథిలావస్థకు చేరుకున్న దశలో బీఆర్ఎస్ ప్రభుత్వం లక్షలాది రూపాయలు మంజూరు చేసి వాటిని భవిష్యత్ తరాలకు పదిలంగా వుంచిందన్నారు.ఈద్గాలు ముస్లిం లకు పవిత్ర స్థలాలు గా గుర్తించి వాటి అభివృద్ధి కి కృషి చేస్తున్నామన్నారు. మోడీ ప్రభుత్వం దేశానికీ స్వాతంత్ర్య తేలేదని,స్వాతంత్ర్య పోరాటంలో ముస్లింల పాత్ర కీలకంగా ఉందన్నారు.గత పాలకులు ముస్లింలను ఓటు బ్యాంకుగా వాడుకున్నారే తప్పా వారి అభివృద్ధికి చేసింది ఏమి లేదన్నారు. గత కొన్ని ఏళ్ళుగా ఈద్గా కు వస్తున్నానని ముస్లింలు ప్రార్థనలు చేసుకోవడానికి ఇబ్బందులు పడుతున్న విషయం చూసి ఈద్గా అభివృద్ధికి నిధులు కేటాయించాన్నారు. పలువురు ముస్లింలు మాట్లాడుతూ బొల్లం మల్లయ్యయాదవ్ ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత ముస్లింలకు అనేక సంక్షేమ పథకాలు వచ్చే విధంగా కృషి చేస్తున్నారన్నారు. తన ఎమ్మెల్యే కోటా నుండి 20 లక్షల రూపాయలు మంజూరు చేసిన ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్‌ను కోదాడ ముస్లింలు సన్మానించారు. సాలార్జంగ్ పేట ముఖద్వారం నుండి భారీ ఎత్తున ఎమ్మెల్యేకు బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. స్థానిక కౌన్సిలర్ షేక్ మదార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద మసీదు గురువు అబ్దుల్ ఖాదర్, సదర్ మహ్మద్, ముఫ్తీ అహ్మద్,మాజీ కో ఆప్షన్ అల్తాఫ్ హుస్సేన్, మసీద్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్, మాజీ కౌన్సిలర్ నయీం, మైనార్టీ నాయకులు బషు మియా, అయుబ్ మౌలానా, కౌన్సిలర్స్ షేక్ మదార్, షఫీ, కదిర్, ఫాతిమా కాజా, కందుల చంద్రశేఖర్, షాబుద్దిన్, కోఆప్షన్ సభ్యులు సాదిక్, గ్రంధాలయ చైర్మెన్ రహీం, ఉపాధ్యక్షులు నైజాం, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చందు నాగేశ్వరరావు, నాయకులు వెంపటి మధు, బెజవాడ శ్రవణ్,వొంటిపులి శ్రీను, సంపేట ఉంపేందర్, బీఆర్ఎస్ నాయకులు, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



కోలా నాగేశ్వరరావుకు సన్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడుగా ఎన్నికైన కోలా నాగేశ్వరరావును మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్యపటేల్, జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్ ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా కొండా దేవయ్య పటేల్ మాట్లాడారు. మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులను విడుదల చేయాలన్నారు. పేదలైన ముందూరు కాపులను ఆదుకోవాలన్నారు. జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి రాష్ట్రస్థాయిలో తనవంతు సహకారం అందిస్తామన్నారు. జర్నలిస్టుల సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అనంతరం జర్నలిస్టుల డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.గోపీనాథ్ , వెంకటేశ్వరరావు, వెంకన్న, శ్రీనివాస్, వేణు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లో చేరికలు

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి
- పార్టీలో చేరిన కాంగ్రెస్ కౌన్సిలర్ విక్రమ్

నవతెలంగాణ-సూర్యాపేట



పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్, బీజేపీలకు చెందిన వారు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 34 వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ మడిపల్లి విక్రమ్‌తో పాటు ఆత్మకూరు (ఎస్) మండలానికి చెందిన కాంగ్రెస్, బీజేపీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు.వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని మోడీ 9 ఏండ్ల పాలనలో దేశం అన్ని రంగాల్లోనూ వెనకబడిందన్నారు.దేశవ్యాప్తంగా బీఆర్ఎస్‌కు ఆదరణ పెరుగుతుందన్నారు.మోడీ సొంతరాష్ట్రం గుజరాత్‌లో కూడా తెలంగాణలో మాదిరిగా నిరంతరం విద్యుత్ సరఫరా లేదని ఆరోపించారు.గత పాలకుల హయాంలో సూర్యాపేటలో మంచినీళ్ల కోసం మహిళలు కొట్లాడిన రోజు నుండి నేడు బీఆర్ఎస్ ప్రభుత్వంతో ఇంటింటికీ మంచినీటి సరఫరా చేస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ అన్నపూర్ణ, జిల్లా గ్రంథాలయాల చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్,జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకట నారాయణగౌడ్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ పుట్ట కిషోర్, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



కంటివెలుగుపై అవగాహన

నవతెలంగాణ-నాగారం

నాగారం మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి గ్రామ సర్పంచ్ పసుపులేటి ప్రేమలత వెంకటరెడ్డి కళాబృందంతో అవగాహన కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కళాబృందంతో కలిసి కంటి వెలుగు కార్యక్రమ కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని కంటిచూపు సమస్యతో బాధపడుతున్న ప్రజలందరూ కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి వడ్డే మహేష్, కళాకారుల బృందం, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకశక్తిని వెలికితీసేందుకే టాలెంట్ టెస్ట్



నవతెలంగాణ-సూర్యాపేట

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడం కోసం టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందని, కొన్నేండ్లుగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమని ప్రముఖ వైద్యులు అమ్మ హాస్పిటల్ చైర్మెన్ డాక్టర్ దాచేపల్లి సుధీర్ అన్నారు.ఆదివారం జిల్లాకేంద్రంలోని సిటీ టాలెంట్ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాన్ని ఆయన విడుదల చేసి మాట్లాడారు.తాను విద్యనభ్యసించే సమయంలో టాలెంట్ టెస్ట్ లు తన ఉన్నతికి ఉపయోగపడ్డాయని గుర్తుచేశారు.విద్యార్థులు బాగా చదివి కుటుంబానికి దేశానికి ఉపయోగపడాలని, వివిధ రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.రానున్న వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూ విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, కార్యకర్తలను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బానోతు వినోద్‌కుమార్,ధనియాకుల శ్రీకాంత్‌వర్మ, సిటీ టాలెంట్ పాఠశాల ప్రిన్సిపాల్ మురళి, అధ్యాపకులు శర్మ, నాయకులు సుమన్, రవి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



నేడు కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

నవతెలంగాణ-గరిడేపల్లి

కార్మికుల సమస్యలపై నేడు కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు షేక్ యాకూబ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై నేడు సూర్యాపేట కలెక్టరేట్ కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయాలన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లుగా తెచ్చి గ్రామపంచాయతీ సిబ్బందికి కార్మిక చట్టాలు వర్తించకుండా కుట్రలు చేస్తుందని తెలిపారు. ఎంతోకాలంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కార్మిక సంఘాలు పోరాడుతుంటే నరేంద్ర మోడీ ప్రభుత్వం రోజుకు 175 రూపాయలు ఇస్తూ కొన్ని గ్రామపంచాయతీలో 4,628 రూపాయలు ఇస్తున్నారని, లేబర్ కోడ్‌ల మూలాన పంచాయతీ కార్మికులకి పీఎఫ్, ఈఎస్ఐ తదితర సంక్షేమాలు కార్మికులకు నోచుకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందిలో అత్యధికులు దళితులు, గిరిజనులు వెనకబడిన వర్గాలకు చెందిన వారు ఉండటం వనల వీరి సమస్యలని పరిష్కరించే నాధుడు లేకపోయాడని చెప్పారు. ఈ సమావేశంలో నాగరాజు, వెంకన్న, సైదులు, బంటు సైదులు, నాగాచారి, వెంకటరత్నం, రాజు, తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

యువత రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ క్రీడలు నిర్వహించడం అభినందనీయమని కాంగ్రెస్ మండల అధ్యక్షులు తూముల సురేష్‌రావు అన్నారు.మండల కేంద్రంలో ఈ నెల 5వ తేదీ నుండి 18 వరకు సచిన్ టెండుల్కర్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడల్లో గెలుపొందిన విజేతలకు శనివారం రాత్రి ఆయన బహుమతులను ప్రధానం చేసి మాట్లాడారు. ప్రభుత్వం యువతను క్రీడలలో ప్రోత్సహించాలని కోరారు. కాగా ఈ క్రీడల్లో పిచ్చిరెడ్డి ఫౌండేషన్ పొనుగోడు ప్రథమ బహుమతి గెలుపొందగా, ద్వితీయ బహుమతి పెన్‌పహాడ్ సచిన్ క్రికెట్ టెండుల్కర్ అసోసియేషన్, తృతీయ బహుమతి మాచారం రాజేష్ అన్న యూత్, చతుర్ధ బహుమతి దుబ్బతండ గ్రామానికి చెందిన క్రికెట్ యూత్ వారు గెలుపొందారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు తండ నాగరాజు, పేరూరి వెంకటేష్, కొండేటి గోపి, పేరూరి నాగేందర్, కట్టోజు నరేష్, దండంపల్లి దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ పునర్నిర్మాణానికి విరాళం
నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని మొగిలిపాక గ్రామంలో యాదవ్ సంఘం వారు నిర్మిస్తున్న శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ పునర్నిర్మాణానికి శ్రీ మత్స్యగిరి లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానచైర్మెన్ ముద్దసాని కిరణ్‌రెడ్డి 2 లక్షల రూపాయల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముద్ద సాని శశికళరెడ్డి,ఉపసర్పంచ్ నర్సింహ, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు భిక్షపతి, యాదవ్ సంఘం అధ్యక్షుడు మల్లయ్య, మాజీ సర్పంచ్ శంకరయ్య, సత్యరాములు, గంట భిక్షపతి, యాదవ సంఘసభ్యులు పాల్గొన్నారు.





అనుదినం జనపక్షం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

యాదాద్రిభువనగిరి

4

సోమవారం 20 ఫిబ్రవరి 2023

ఎలుక కిష్టయ్య కుటుంబానికి ఆర్థికసాయం
నవతెలంగాణ-అడ్డగుడూర్

మండలపరిధిలోని బొడ్డుగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఎలుక కిష్టయ్య ఇటీవల గుండె పోటుతో మరణించాడు.ఆదివారం దశదిన కర్మకు పలువురు నేతలు హజరై సంతాపసభ నిర్వహించారు.పలువురు ఆర్థికసాయం అందజేశారు.మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు మెట్టుహరి క్వింటా బియ్యం అందజేశారు.యాదవ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈకార్య క్రమంలో బీఆర్ఎస్ మండల నాయ కులు,ప్రజాప్రతినిధులు, బంధు మిత్రులు, మాలమహానాడు సంఘం నాయకులు, యాదవ్ విద్యా వంతుల వేదిక నాయకులు పాల్గొన్నారు.



గ్రామపంచాయతీ నిధులపై ఫ్రీజింగ్ ఎత్తివేయాలి
నవతెలంగాణ-మోత్కూర్

గ్రామ పంచాయతీ నిధులు డ్రా చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం విధించిన ఫ్రీజింగ్ వెంటనే ఎత్తివేయాలని సీపీఐ(ఎం)మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు.ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పంచాయతీ నిధులపై ప్రభుత్వం ఫ్రీజింగ్ విధించడంతో గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు చెల్లించడం లేదన్నారు.గ్రామాల్లో తాగునీటి సరఫరా, ట్రాక్టర్ నిర్వహణ, పారిశుధ్యం తదితర పనులకు నిధులు లేక సర్పంచులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.అరకొర జీతాలతో కాలం వెళ్లదీస్తున్న పంచాయతీ కార్మికులకు నెలలు తరబడి వేతనాలు చెల్లించకపోవడంతో కుటుంబాలను పోషించుకోలేక నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్మికులకు సమాధానం చెప్పలేక, గ్రామపంచాయతీల్లో అవసరాలకు నిధులు సర్దుబాటు చేయలేక సర్పంచులు అప్పుల పాలవుతున్నారని తెలిపారు.పంచాయతీల ఖాతాల్లో నిధులు ఉన్న డ్రా చేయకుండా ప్రభుత్వం ఫ్రీజింగ్ విధించడం అన్యాయమన్నారు.ప్రభుత్వం వెంటనే గ్రామ పంచాయతీల నిధులపై ఫ్రీజింగ్ ఎత్తివేయాలని కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లిప్రభాకర్, పిట్టల చంద్రయ్య, సైదులు పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరం ప్రారంభం
నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్‌కే హాస్పిటల్, చావా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పల్లె పల్లకి వైద్యం కార్యక్రమంలో భాగంగా 93వ ఉచిత వైద్య శిబిరం వలిగొండ మండలం దాసిరెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించారు.వైద్య శిబిరాన్ని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆదివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో వైద్యులు వైద్యం అందించడాన్ని అభినందించారు.శిబిరం నందు ఆర్‌కే హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా రాజ్‌కుమార్, డాక్టర్ చావా అశ్లేష దంత వైద్య నిపుణులు రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించారు.గ్రామప్రజలకు బీపీ, షుగర్, లిపిడ్ ప్రొఫైల్, యూరిక్‌యాసిడ్, బీఎండీ, నరాల బలహీనతకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు.అవసరమైన మందులను పంపిణీ చేశారు.శిబిరంలో 150 మందికి పైగా పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు.



ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం
నవతెలంగాణ-గుండాల

మండలంలోని వెల్మజాల గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అన్నదాత పంజాల జ్యోతి కిషన్ దంపతులు,సంగి శ్రీనివాస్,సింగారం నర్సింహ,శరత్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



చావా ఫౌండేషన్ సేవలు అభినందనీయం
నవతెలంగాణ-వలిగొండరూరల్

పేద ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం చావ పౌండేషన్ వారు అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని దాసిరెడ్డిగూడెంలో చావా ఫౌండేషన్, రోటరీ క్లబ్ వారు సంయుక్తంగా భువనగిరి ఆర్‌కే ఆస్పత్రి వారి సౌజన్యంతో నిర్వహించిన పల్లె పల్లెకు వైద్యం అనే ఉద్దేశంతో ఉచిత వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు.అవసరమున్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రాంతాలలో ఉన్నతమైన ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమిరెల్లి సరితా సంజీవరెడ్డి, ఎంపీటీసీ నోముల మల్లేశం, పీఏసీఎస్ చైర్మెన్ సుర్కంటి వెంకట్‌రెడ్డి, తుమ్మలవెంకట్‌రెడ్డి, మొగుళ్ల శ్రీనివాస్, బండారు శ్రీనివాస్‌రావు, పలుసం రమేష్, గుండు శేఖర్‌రెడ్డి,బెళ్లి నర్సింహ,వైద్యులు రాజ్‌కుమార్, అశ్లేష తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు మండల అధ్యక్షులుగా మండల లతీఫ్
నవతెలంగాణ-అడ్డగూడూరు

మాల మహానాడు మండల అధ్యక్షులు కోటమర్తి గ్రామానికి చెందిన మండల లతీఫ్‌ను నియమిస్తున్నట్లు మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మెట్టు హరి నియామకపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా లతీఫ్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో మండల అధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు తలమల హుస్సేన్ , జిల్లా అధ్యక్షులు మెట్టుహరికి, సంఘం నాయ కులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో మాల సామా జిక వర్గానికి ఎల్లవేళలా వారికి అండ దండగా నిలుస్తానన్నారు. అందరం ఐక్యంగా ముం దుకుసాగాలని కోరారు.



ఈ కార్యక్రమంలో జక్కులయాదగిరి, బొడ్డుగూడెం గ్రామఅధ్యక్షులు రేఖల ఇమ్మానియేల్, శీలం జక్కయ్య, రేఖల రాజారావు,చీపూరి అనిల్‌కుమార్, కురుమిళ్ల నర్సయ్య, రేఖల రూపేష్, తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా పారిశుధ్య కార్మికుల జీవన పరిస్థితులు

పెండింగ్‌లో మూడునాలుగు నెలల వేతనాలు

అప్పుల పాలవుతున్న కార్మికులు

మురికి కూపంలో పనితో రోగాల మాయం

నవతెలంగాణ-భూధాన్‌పోచంపల్లి

పారిశుధ్య కార్మికులు గ్రామాలలో వార్డులు శుభ్రం చేస్తూ మోరీలు శుభ్రం చేస్తూ గ్రామాన్ని సుందరగా తీర్చిదిద్దడంలో పారిశుద్ధ్య కార్మికులు ఎనలేని కృషి చేస్తున్నప్పటికీ వారి మీద ప్రభుత్వాలు కక్షపూరితంగా వ్యవహరిస్తుంది.వంశం పరంపర్యంగా ఆ పనులే చేసుకుని బతికేలా సమాజం విరిగిసి వారినందులో బంధింప చేసి ఆ పని చేస్తున్నారన్న కనీస సానుభూతి చూపే వారి కన్నా చీచీఅంటూ ఈసడించుకుంటూ ముక్కు మూసుకొని పోయేవారు ఎక్కువ.సామాజికంగా ఇటు పనిపరంగానూ వివక్ష ఎదుర్కొంటూ ఎవ్వరూ చేయలేని పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు రాష్ట్ర సర్కారీ ఇస్తున్న అక్షరాల రూపాయలు 8500 మాత్రమే.దానికి పెద్ద గొప్పలు చెప్పుకుంటున్నది.ఆ జీతం అందుతుందా అంటే అది కూడా లేదు. నాలుగైదు నెలలకు ఒకసారి తీసుకునే పరిస్థితి కార్మికులు ఏ పంచాయతీ కార్మికుల్ని కదిలించిన ఒక్కొక్కరిది ఒక్కో గాథ అయినా తమ సమస్యలు చెప్పుకోవడానికి భయపడుతున్న పరిస్థితి.మల్టీపర్పస్ బాండ్ పేపర్ రాయించుకోవడమే తాము చెప్పినట్లు ఉంటేనే పనిలో కొనసాగిస్తాం..లేకుంటే తీసేస్తామని బెదిరింపు ధోరణి క్షేత్రస్థాయిలో ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది.దీంతో సర్పంచులకు భయపడి వారి వ్యవసాయ పనులు.ఇంటి పనులు కూడా చేస్తున్నారు.ఎలక్ట్రీషియన్లు, వాటర్‌మెన్లు నిరంతరం వీధుల్లో ఉండాలి.వారి రక్షణ కోసం సర్కారీ ఏ ఒక్కటి చేయడం లేదు.ఉదయం 6 గంటల నుంచి పనుల్లో ప్రారంభమై 10 గంటల వరకు మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 5 గంటల దాకా ఎవ్వరు చేయలేని పని చేస్తున్న వారికి కనీసం ఈఎస్ఐ,పీఎఫ్ వంటి సౌకర్యాలు కూడా లేవు.రోగం వచ్చిన నొప్పి వచ్చిన సొంత పైసలు పెట్టుకొని చూయించుకోవాల్సిందే.కారోబార్,బిల్‌కలెక్టర్ సైతం చాలా అవమాన భారంతో పనిచేస్తున్నారు.వారే బిల్లులు వసూళ్లు లైట్లు వేస్తున్నారు.కొన్ని చోట్ల అయితే మూలాల్లో మట్టి కూడా తీస్తున్న పరిస్థితి ఉంది.కొన్ని చోట్ల నాలుగైదు పనులు చెప్పి టార్గెట్లు పూర్తి చేయలేదని వేధిస్తున్న పరిస్థితి.గ్రామపంచాయతీ పనిచేస్తున్న సిబ్బంది అత్యధికులు దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలకు చెందిన పేదలు పాలకులు మారినా వీరి బతుకులు మాత్రం మారడం లేదు.76 ఏండ్ల స్వాతంత్ర్యంలో నిర్లక్ష్యం నిరాదరణకు గురైన వారు గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులే గ్రామ పంచాయతీ ఉద్యోగులు.కార్మికులందర్ని పర్మినెంట్ చేసి కనీస వేతనం నిర్ణయించాలని, సుదీర్ఘకాలం పోరాడి సాధించుకున్న చట్టాలను ప్రభుత్వాలు కాలరాస్తున్న పరిస్థితి కేంద్రం బీజేపీ ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని కోరుతున్నా కనీసవేతనం నెలకు రూ.26 వేలుగా నిర్ణయించాలని, ఆలోపు మున్సిపల్ కార్మికులకు ఇస్తున్నట్టుగా గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచి జీవో నెంబర్ 60 ప్రకారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కారోబార్ బిల్లు కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.శాస్త్రీయమైన విధానం 500 మంది జనాభాకు ఒక్క కార్మికుడు చొప్పున లెక్కించిన వేతనాన్ని రూపాయలు 8500 గా నిర్ణయించింది అదునంగా ఉన్న కార్మికులకు ఎలాంటి వేతనాలు చెల్లించడం లేదు ఒక కార్మికునికి ఇచ్చే వేతనాన్ని అక్కడ పనిచేసే కార్మికులందరూ పంచుకుంటున్నారు.ఫలితంగా రూపాయలు 3500 నుండి 4500 మాత్రమే వేతనాలు పొందుతున్నారు.ఈ విధానం కొండనాలికకు మందు వేస్తే ఉన్న నాలిక ఓడినట్లు ఉంది.ఉద్యోగ భద్రత కల్పించే పర్మినెంట్ చేసి కనీస వేతనాలు పెంచాలని గ్రామపంచాయతీ సిబ్బంది ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా నామమాత్రంగా వేతనాలు పెంచి గ్రామపంచాయతీ సిబ్బంది మెడకు ఉరితాడు బిగించారు. వివిధ కేటగిరిలను రద్దు చేసి మల్టీపర్పస్ విధానాన్ని తీసుకొచ్చారు.కలం పట్టిన



కారోబారు,బిల్‌కలెక్టర్ల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు.జీవో నెంబర్ 51కు ముందు గ్రామంలో గౌరవప్రదంగా జీవించిన కారోబార్ మల్టీ పర్పస్ వర్కర్ విధానం సాకుతో పారిశుధ్యం వీధి దీపాల నిర్వహణ, టాక్టర్ నడపడం, చివరకు ప్రజాప్రతినిధుల ఇండ్లలో వ్యక్తిగత పనులు చేస్తున్నారు

నేడు జరిగే పాదయాత్రను జయప్రదం చేయండి

సీఐటీయూ మండల కార్యదర్శి-మంచాల మధు

గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరు రోజుల నుండి కొనసాగుతున్న పాదయాత్రలో ఉద్యోగ కార్మికులందరూ పాల్గొనాలి. పాదయాత్రకు వివిధ ఉద్యోగ కార్మిక సంఘాలు, ప్రజాసంఘాలు మద్దతునివ్వాలి.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి.పారిశుధ్య కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26 వేలుగా నిర్ణయించాలి.జీవో నెంబర్ 60 ప్రకారం కార్మికులకు నెలకు రూ.15600, కారోబార్, బిల్‌కలెక్టర్లకు రూ.19500, కంప్యూటర్ ఆపరేటర్లకు రూ.22,750 చొప్పున వేతనాలు చెల్లించాలి.కారోబార్, బిల్‌కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలి.మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి.పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి.పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాదబీమా సౌకర్యం అమలు చేయాలి.



అభివృద్ధి,ప్రజాసేవే బీర్ల ఫౌండేషన్ లక్ష్యం



నవతెలంగాణ-గుండాల

బడుగు,బలహీనవర్గాల అభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యంగా బీర్ల ఫౌండేషన్ పనిచేస్తుందని బీర్ల ఫౌండేషన్ చైర్మెన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు.మండలంలోని బుర్జుబావి గ్రామంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాటర్‌ఫిల్టర్‌ను ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజాసేవే లక్ష్యంగా బీర్ల ఫౌండేషన్ ఆలేరు నియోజకవర్గంలో ఇప్పటికే 170 గ్రామాల్లో వాటర్ ఫిల్టర్లు ఏర్పాటు చేసి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నామన్నారు.కరోనా కష్టసమయంలో ప్రతి గ్రామంలో గడప గడపకు నిత్యావసర సరుకుల పంపిణీ,నియోజకవర్గంలో ప్రత్యేకంగా నాలుగు అంబులెన్స్‌ల ఏర్పాటుచేసి సేవల ందించామన్నారు.ఎన్నికల హామీల అమలులో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందన్నారు.రానున్న రోజుల్లో కాంగ్రెస్‌కు మీ ఆశీస్సులు అందిస్తే పార్టీలకతీతంగా ఆలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందా మన్నారు.అనంతరం గ్రామంలోని ప్రతి కుటుంబానికి వాటర్‌క్యాన్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.వాటర్ ప్లాంట్ దాత బీర్ల ఫౌండేషన్ చైర్మెన్ బీర్ల అయిలయ్యకు గ్రామస్తులు ఘన స్వాగతంతో పాటు పూలమాలలు, శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్ర మంలో పీఏసీఎస్ చైర్మెన్ లింగాల భిక్షంగౌడ్, ఫౌండేషన్ వైస్‌చైర్మెన్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరుపు యాదగిరిగౌడ్,మాజీ జెడ్పీటీసీ కోలుకొండ యాదగిరి,సర్పంచ్ ఏలూరి రాంరెడ్డి,ఎంపీటీసీలు సంగి అలివేలు వెంకటాద్రి,కొర్న నరేష్,కేమిడి అనిత రవికుమార్,ఎస్సీసెల్ మండల అధ్యక్షులు కుమ్మరికుంట్ల రాజారత్నం,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొన్నగాని నారాయణ,తోటకూర రాజు,గ్రామ శాఖ అధ్యక్షుడు చెట్లపల్లి అంజయ్య,వార్డుసభ్యులు నాగయ్య,మహేష్,నాయకులు వల్లపు రాజు,మధు రాజగొల్ల,బాలరాజు,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకోవాలి
నవతెలంగాణ-ఆలేరుటౌన్

నేటి సమాజంలో విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాధికారి కే.నారాయణరెడ్డి, ఆలేర్ జూనియర్ సివిల్ జడ్జి సూర సుమలత అన్నారు. మండల కేంద్రంలో శ్రీ రామకృష్ణ విద్యాలయం ఆవరణలో శ్రీ రామకృష్ణ పరమహంస జయంతి పురస్కరించుకొని 39 వ వార్షికోత్సవ వేడుకలు పాఠశాల ప్రధానా చార్యులు బండిరాజుల శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. హైదరాబాద్ రామకృష్ణ మఠం సత్య చైతన్య మహారాజ్‌తో కలిసి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఏకాగ్రత, పట్టుదలతో విద్యపై పట్టు సాధించా లన్నారు.రామకృష్ణ పరమహంస, శారదామాత, స్వామి వివేకానంద- ఈ మూర్తి త్రయం జీవితాలను చదివితే మనకు కావాల్సిన విద్య అందుతుందన్నారు. బుద్ధిజీవి అయిన మానవుడు విద్యార్థి దశ నుండే చదువుతో పాటు సంస్కారాన్ని అల వరచుకోవాలని పేర్కొన్నారు.విద్యార్థిని విద్యార్థులకు విద్యానందిస్తూ అత్యున్నత పౌరులుగా తీర్చిదిద్దుతున్న శ్రీ రామకృష్ణ విద్యాలయం విద్యాలయ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశంను పాఠశాల యాజమాన్యం ఘనంగా శాలువా,మెమోంటోతో సత్కరించారు. విద్యా ర్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో ఆహ్వానితులను అలరించారు.ఈ కార్యక్రమంలో ఆలేరు పురపాలక సంఘంచైర్మెన్ వస్పరి శంకరయ్య, డా.పోరెడ్డి రంగయ్య,దూడల వెంకటేశ్, గుండు జగన్మోహన్, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



ఆయిల్‌ఫామ్ సాగుతో అధికలాభాలు



నవతెలంగాణ-మోత్కూర్

ఆయిల్‌ఫామ్ సాగుతో అధిక లాభాలు సాధించవచ్చని, రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి కోరారు.మోత్కూరు మండలం అనాజిపురం గ్రామంలో రైతు పంజాల రామకృష్ణ వ్యవసాయక్షేత్రంలో ఆదివారం ఆయిల్ ఫామ్ మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంటనూనెల ఉత్పత్తిలో ఆయిల్‌ఫామ్ ఎంతో డిమాండ్ ఉన్న పంట అన్నారు. తక్కువ పెట్టుబడితో సాగు చేయవచ్చని, మొక్కలు ఒక్కసారి నాటితే మూడేండ్ల తర్వాత 30 ఏండ్ల పాటు పంట దిగుబడి వస్తుందన్నారు.ప్రభుత్వం కూడా పలు రకాల సబ్సిడీలు ఇస్తూ ప్రోత్సహిస్తుందని తెలిపారు. రైతులు మూస పద్ధతిలో సాగు చేసే పంటలకు స్వస్తి పలికి ప్రత్యామ్నాయ లాభాలు వచ్చే ఆయిల్‌ఫామ్ సాగు చేయాలని కోరారు.ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి వచ్చిన రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గోరుపల్లి శారదసంతోష్‌రెడ్డి, సర్పంచ్ ఉప్పల లక్ష్మీయాదయ్య, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కొండా సోమల్లు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గోరుపల్లి సంతోష్‌రెడ్డి, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, రైతుబంధు గ్రామ కోఆర్డినేటర్ నిమ్మల సత్యనారాయణ, గ్రామశాఖ అధ్యక్షుడు వల్లందాసు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



శంకర్‌కు సన్మానం
నవతెలంగాణ-ఆలేరుటౌన్

కోమటిరెడ్డి యువసేన ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు చొప్పదండి పూర్ణచందర్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణానికి చెందిన కంతుల శంకర్ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎలుగల శివ, శ్రీనివాస్, కటకం రాజు, బజరంగ్‌దళ్ యూత్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పదోతరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ పరీక్షలు
నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండల కేంద్రంలో ఆదివారం భజరంగ్ యూత్ వార్షికోత్సవం పురస్కరి ంచుకొని ఎస్ఆర్ కాలేజీలో 10 వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భజరంగ్ యూత్ అధ్యక్షుడు సీస శివ, కంసాని మహేష్,బరిగె వెంకటేశ్,అయిలి శివ, మొరిగాడి వంశీ, వినయ్ ,శివ, సందీప్ ,శరత్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అప్పలపాలు చేసిన కేసీఆర్
నవతెలంగాణ-ఆలేరురూరల్

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించడానికి ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేశారు కానీ సీఎం కేసీఆర్ మాత్రం వారి కుటుంబ సభ్యులను ధనికులుగా చేసి తెలంగాణ రాష్ట్ర ప్రజలను పేదవారుగా ఉండేటట్టుగా చూసారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య మండిపడ్డారు. ఆదివారం మండలంలోని శర్బనాపురం గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు.వైఎస్.రాజశేఖర్‌రెడ్డి నియమించిన ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ ప్రజలకు సేవ చేసే విషయంలో ప్రభుత్వం వెనుకడుగు వేస్తుందని సూచించారు.2023 సంవత్సరంలో రాష్ట్రంలో బీఆర్ఎస్ కనుమరుగవుతుందన్నారు.ఆలేరు నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని ఆరోపించారు.ఇక్కడి స్థానిక ఎమ్మెల్యే కేవలం సంపాదించుకోవడానికి రాజకీయం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గడ్డమీది నరేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు బుగ్గ నరేష్ ,మాజీ ఉపసర్పంచ్ సైదాపురం శాంతమ్మ ,పార్టీ నాయకులు సిరిగిరి సారయ్య,బోడ నరేష్,వట్టెం నర్సింహులు, కారే రమేష్, వట్టపు శ్రీశైలం, బోడ శ్రీకాంత్, సిరిగిరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.





కొల్లూరులో శివపార్వతులకు కల్యాణం
నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో కాశీవిశ్వేశ్వరస్వామి దేవాలయంలో శనివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివపార్వతులకు టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి దంపతులు కుటుంబ సమేతంగా కల్యాణం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా కొల్లూరు గ్రామంలో కాశీవిశ్వేశ్వర దేవాలయం నిర్మించడం జరిగిందన్నారు.ఆలయానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారన్నారు.



నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన బీఆర్ఎస్ ప్రభుత్వం
నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం మాసాయిపేటలో ఆదివారం బుడిగ నరేష్ కుమారుడు అన్విత్ అనారోగ్య ఖర్చుల నిమిత్తం హైదరాబాదులోని నిమ్స్ హాస్పటల్లో చికిత్స కోసం రూ.3,50,000 చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి కేసీఆర్ ప్రభుత్వం అపద సమయంలో ఆదుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు గుణగంటి బాబురావుగౌడ్, మాజీ ఎంపీటీసీ గొట్టిపర్తి బాలరాజుగౌడ్, వాకిటి కిష్టయ్య, బండ బాలసిద్ధులు, గుణగంటి సైదులుగౌడ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలం గొలనుకొండ గ్రామంలో 2008-2009 పదవ తరగతి చదివిన ఎనిమిది మంది మిత్రులు అకస్మాత్తుగా చనిపోవడంతో అమరవీరుల జ్ఞాపకార్థంగా ఒక్కరోజు వాలీబాల్ క్రీడలను ఆదివారం ప్రారంభించారు.క్రీడలో 12 జట్లు 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు మొదటి బహుమతిగా 3000 రూపాయలు రెండో బహుమతిగా 2000 రూపాయలు గ్రామ సర్పంచ్ బైరపాక లక్ష్మీరామచంద్రయ్య,ఎంపీటీసీ బాకీ లక్ష్మీరాములయ్య విజేతలకు నగదుతో పాటు షీల్డ్ బహూకరించారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు పూలనాగయ్య, ప్రధానోపాధ్యాయులు మల్లయ్య,పాలసంఘం చైర్మెన్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు ఆంజనేయులు, విజయ్, పూలచంద్ర,కుమార్, సందీప్, అనిల్ పాల్గొన్నారు.

అన్నదానం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలో జరుగుతున్న మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు ఆదివారం శ్రీశ్రీశ్రీ త్రికుటేశ్వర ఆలయం వద్ద గ్రామానికి చెందిన సంకరమది చక్రారెడ్డి-ధనలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు పుల్లారెడ్డి, ఇంద్రారెడ్డి, దామోదర్‌రెడ్డి భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ముందుగా అన్నదానాన్ని ఎంపీపీ నెమ్మాది భిక్షం ప్రారంభించారు. ఇటీవల అన్నారం బ్రిడ్జి గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని కూడా ఆయన మరలా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాయిలి లక్ష్మిశ్రీనివాస్, దాతలు రవికిరణ్ రెడ్డి-రజిత, కిరణ్ రెడ్డి-విజయ, కిషోర్-కవిత, సందీప్ రెడ్డి-పనిత దంపతులు, శృతి, దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు దేవాలయ చైర్మన్ సంకరమద్ది నిరంజన్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులు సంకరమద్ది శ్రవణ్‌రెడ్డి, కొండ జానకిరాములు, కమిటీ సభ్యులు ఏపూరి నగేష్, మచ్చ బక్కయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతంగా మనస్సు

నవతెలంగాణ-రామన్నపేట

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతను పెంపొందించుకోవాలని, ఆధ్యాత్మిక చింతనతోనే మనస్సు ప్రశాంతంగా ఉంటుందని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు.మండలంలోని సిరిపురం గ్రామంలో ఆదివారం శ్రీ పార్వతి పరమేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారి కల్యాణమహోత్సవం వైభవోపేతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పున్న లక్ష్మి జగన్మోహన్, సర్పంచ్ అప్పం లక్ష్మినర్సు, ఎంపీటీసీ బడుగు రమేష్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీపీ నీలదయాకర్, మాజీ ఎంపీటీసీలు రాపోలు నర్సింహ, పున్న వెంకటేశం, కునూరు ముత్తయ్య, అప్పంరామేశ్వరం, మిర్యాల భాస్కర్, బండ శ్రీనివాస్‌రెడ్డి, దాసిరెడ్డి శ్రవణ్‌కుమార్‌రెడ్డి, నన్నూరి నర్సిరెడ్డి, ఆముద లక్ష్మణ్, ఆవుల శ్రీధర్, కంకాలహరీష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న కేంద్రం

నవతెలంగాణ-మోత్కూర్

గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు నేరుగా నిధులు విడుదల చేస్తూ అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని బీజేపీ ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి కడగంచి రమేష్ అన్నారు. ప్రజా గోస బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా ఆదివారం మోత్కూర్ మండలం దాచారం, పొడిచేడు, పాలడుగు గ్రామాల్లో నిర్వహించిన శక్తి కేంద్రాల కార్నర్ సమావేశాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.గ్రామాలకు వస్తున్న నిధుల్లో ఎక్కువ భాగం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులే ఉన్నాయన్నారు.ఆ నిధులు కూడా గ్రామాల అభివృద్ధికి వినియోగించకుండా రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లిస్తుందని ఆరోపించారు. గ్రామాల్లో జరుగుతున్న సీసీరోడ్లు, మురికి కాలువలు, డంపింగ్ యార్డులు,శ్మశానవాటికలు, నర్సరీలు, రైతు వేదికలు లాంటి అన్ని పనుల్లో కేంద్ర ప్రభుత్వం నిధులు ఉన్నాయన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను తప్పుదారి పట్టించేలా కేంద్రంపై ఆరోపణలు చేస్తుందని విమర్శించారు.ఈ సమావేశాల్లో శక్తి కేంద్రాల ఇన్‌చార్జీలు జినుకల మల్లయ్య, దీటి సందీప్, గుంటిసతీష్, గుదే మధుసూదన్, రాధారపు మల్లేశం, నారబోయిన కొండల్, మండల ఇన్‌చార్జి గౌరు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు బయ్యాని చంద్రశేఖర్, కొణతం నాగార్జున రెడ్డి, సాయిబాబా, మాజీ ఎంపీపీ దీటి సంధ్యారాణి, మున్సిపాలిటీ అధ్యక్షుడు బయ్యాని రాజు, నియోజకవర్గ కన్వీనర్ కాప రవి, కూరాకుల వెంకన్న, దయాకర్‌రెడ్డి, నర్సిరెడ్డి, నోములవెంకన్న, రాముయాదవ్, ప్రధాన కార్యదర్శి నర్సింగ్, మహేష్, బాలనర్సయ్య, సైదులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

యువతకు స్ఫూర్తి శివాజీ



నవతెలంగాణ-మోత్కూర్

యువత చత్రపతి శివాజీని స్ఫూర్తిగా తీసుకొని దేశం కోసం పనిచేయాలని శివాజీ యూత్ అధ్యక్షుడు బిళ్లపాటి గోవర్ధన్‌రెడ్డి అన్నారు.చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఆదివారం అంబేద్కర్ చౌరస్తాలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాజీ దేశం కోసం, ధర్మం కోసం పనిచేశారని, తాను నమ్మిన సిద్ధాంతాలను పాటిస్తూ సమాజం కోసం ప్రాణాలర్పించారని కొనియాడారు. శివాజీ జయంతిని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంబోజు మహేందర్, సకినాల వివేక్, పిట్టల సంపత్ , ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వేణు, దోర్నాల హరీష్ ,నవీన్, గణేష్ , పవన్ తదితరులు పాల్గొన్నారు.

గుండాల : చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా హిందూవాహిని ఆధ్వర్యంలో మండలంలో భారీ శోభాయాత్ర (బైక్ ర్యాలీ) పలు గ్రామాల మీదుగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ నూనెగూడెం గ్రామ దుర్గామాత ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం,ధర్మం కోసం పోరాడిన గొప్ప మహనీయుడు చత్రపతి శివాజీ అన్నారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రజాకార్ల పరిపాలన కొనసాగిస్తున్నదన్నారు.రానున్న రోజుల్లో బీఆర్ఎస్ నాయకులకు గుణపాఠం చెప్పాలని కోరారు.రాష్ట్రంలో మనకు చత్రపతి శివాజీ పరిపాలన విధానం,ఆ రోజులు రావాలన్నారు.ఈకార్యక్రమంలో మండలఅధ్యక్షుడు మరాఠీ బీరప్ప,మాజీ సర్పంచ్ బబ్బూరి సుధాకర్ నాయకులు జక్కిరెడ్డి మదన్మోహన్ రెడ్డి,మచ్చ వివాకర్ రెడ్డి,పింగళి విజయ రెడ్డి,గంగాపురం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : మండలకేంద్రంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని బీజేపీ రాష్ట్ర నాయకులు సుధగాని హరిశంకర్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగె శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బి.జహంగీర్,అయిలి సందీప్, కళ్లెంరాజు, బీరుకూరి ప్రదీప్, సంపత్, గోపగాని అనిల్ పాల్గొన్నారు.

రాజపేట : మండల కేంద్రంలో ఆదివారంభారతమాత ముద్దుబిడ్డ ధైర్యానికి, ధీరత్వానికి ప్రతీక, దేశభక్తికి మారుపేరు చత్రపతి శివాజీ జయంతిని శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎర్రగోకుల జశ్వంత్, కుమ్మరి లక్ష్మణ్, కాకళ్ల ఉపేందర్, గవ్వల సిద్దేశ్వర్,ఎర్రగోకుల వినోద్, మాయకోటి రాజు, సంగెం వేణు, మార్క శివ, ఎర్ర గోకుల రాజు, గౌటే భరత్ కుమార్, గద్దె సందీప్, ఎండి హైమద్, గడ్డం కృష్ణ, అడెపు గణేష్, ఎండి బాబు, తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో ఆదివారం చత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు, పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొలిపాక జగదీష్, సలిగంటి వాసు, మాలోతు కృష్ణ, సలిగంటి గణేష్, కోన వేణుగోపాల్, పగిడి వంశీ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



నాంపల్లి : నాంపల్లి హిందూ వాహిని ఆధ్వర్యంలో ఆదివారం నాంపల్లి మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. వేణుగోపాల స్వామి ఆలయం నుండి బైక్ ర్యాలీ ప్రారభించి అంబేద్కర్ చౌరస్తా వరకు డీజే పాటలతో వెళ్లారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏరెడ్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. మరాఠా రాజ్య స్థాపకుడు శివాజీ మహారాజ్ గొప్ప యోధుడనీ, అలాంటి యోధుడి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, దాచేపల్లి నర్సింహా, కర్నాటి శ్రీహరి, కోట రఘునందన్, ఆనంద్, నాగరాజు, శ్రీశైలం, పానగంటి మహేష్, నాంపల్లి సతీష్, హిందూ వాహిని సభ్యులు నాంపల్లి శివ, జైపాల్ రెడ్డి, మల్లికార్జున్, భరత్, ప్రశాంత్, సాయి, శ్రీకాంత్, మణి, గిరి తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-భువనగిరి

వాసవి క్లబ్ యాదాద్రి భువనగిరి ఆధ్వర్యంలో మహా శివరాత్రి మహోత్సవాన్ని పురస్కరించుకొని దక్షిణేశ్వరాలయం దోబీవాడ భువనగిరిలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. సుమారు 400 మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు.సహృదయ అనాథ వృద్ధాశ్రమం రాయగిరిలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం,అమ్మ ఓడి మానసిక వికలాంగుల అనాథవృద్ధాశ్రమం వంగపల్లిలో అన్నదానం, సహృదయ అనాథ వృద్ధాశ్రమం రాయగిరికి రిఫ్రిజిరేటర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ కార్యదర్శి ఇరుకుల్లరామకృష్ణ, క్లబ్ కార్యదర్శి సుగ్గులచంద్రశేఖర్, కోశాధికారి మిత్తింటిభాస్కర్, జోన్ చైర్మెన్ మంచాల ప్రభాకర్, సభ్యులు బల్లి సోమశేఖర్, కొడితాల కరుణసాగర్, బుడుమ సాయి, పద్మాల ప్రభాకర్, సోమ బనారస్ దేవాలయ చైర్మెన్ రత్నపురం శ్రీశైలం, మున్సిపల్ కౌన్సిలర్ రత్నపురం బలరాం పాల్గొన్నారు.




భక్తిశ్రద్ధల నడుమ ఉపవాస దీక్షలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలకేంద్రంలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని శనివారం అర్ధరాత్రి శివ భక్తులు భక్తిశ్రద్ధల నడుమ ఉపవాస దీక్షలు నిర్వహించారు.పట్టణంలోని శివాలయం, సంతోషిమాత శివాలయాలలో శివపార్వతుల కల్యాణం నిర్వహించారు.భక్తులకు ఆర్యవైశ్య సంఘంనాయకులు పాలు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బండి శ్రీనివాస్, బీజన బాలరాజు, ఐడియా శ్రీను, సరాబు. సంతోష్. సముద్రాల రవి, చోల్లేటి. కనకభూషణం, సముద్రాల సత్యనారాయణ,సముద్రాల శ్రీనివాస్,ములుగు అమర్నాథ్, ములుగు బద్రీనాథ్,మహేందర్, సరాబు లక్ష్మణ్, మంచన.మల్లేశం, అయిత. వెంకటేష్, మొలుగు బద్రి, బేలేదే. సంతోష్, పడిగెల. రాజు, బేలేదే శ్రీధర్, చందా సాయిబాబా, తోట ప్రసాద్, పుల్లూరి శ్రీను, రెపాల. రమేష్ అయిత నాగరాజు. పద్మ ప్రకాష్. నీల. అభిలాష్.మురారిశెట్టి. అశోక్ సాయి గూడెం, బహదూర్ పేట పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ముస్లిమ్ మైనారిటీ నూతన కమిటీ అధ్యక్షుడిగా మహ్మద్ రషీద్

నవతెలంగాణ-డిండి



డిండి మండల కేంద్రంలోని షాదీఖానాలో డిండి ముస్లిం మైనార్టీ నూతన కమిటీని ఆదివారం గౌరవాధ్యక్షులు పీర్ మహమ్మద్ సాబ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా మహమ్మద్ రషీద్, ఉపాధ్యక్షులుగా షేక్ అన్వర్, మహమ్మద్ అబ్దుల్లా, కార్యదర్శిగా మొహమ్మద్ షబ్బీర్, సహాయ కార్యదర్శిగా మొహమ్మద్ సోహెల్, ప్రచార కార్యదర్శిగా మహమ్మద్ మోయిన్, కోశాధికారిగా మహమ్మద్ అబ్దుల్ జవ్వాద్, ముఖ్య సలహాదారులుగా కలీం, మొహమ్మద్ నిరంజన్, మొహమ్మద్ సిరాజ్, మొహమ్మద్ నసీర్, మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం, సలహాదారులుగా మహమ్మద్ సద్దాం, మహమ్మద్ జాంగిర్, మొహమ్మద్ మెహరాజ్, మొహమ్మద్ అవేజ్, మొహమ్మద్ చాంద్ పాషా, షేక్ చాంద్ పాషాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ నూతన కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ రషీద్ మాట్లాడుతూ భవిష్యత్తులో డిండి ముస్లిం మైనార్టీని అభివృద్ధి పదంలో నడుపుతానని తెలియజేశారు. తన ఎన్నికకు సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని బట్టుగూడెం గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఆదివారం శ్రీ శ్రీ ఇష్టకామేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో భాగంగా సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ గుంటుక వెంకట్‌రెడ్డి, మార్కెట్ చైర్మెన్ మార్ల చంద్రారెడ్డి, హలియా మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, మండల కో -అప్షన్ మెంబర్ భషీర్, దేవస్థాన చైర్మన్ చెన్ను వెంకట్‌రెడ్డి, బోయ నరేందర్ రెడ్డి, బీఆర్ ఎస్ సీనియర్ యువ నాయకులు మెండే సైదులు, స్థానిక ఎంపీటీసీ కత్తి మహేశ్వరీ -ముత్యాలు రెడ్డి, రామావత్ మల్లికార్జున్, డైరెక్టర్ కిషన్ నాయక్, విజయారెడ్డి, దేవస్థాన కమిటీ సభ్యులు కూన్ రెడ్డి శశిరెడ్డి, మెదరీ ఇద్దయ్య, కత్తి గోవింద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు వేముల వీరేశం పరామర్శ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోని చిన్నతుమ్మలగూడెం గ్రామంలో ఆదివారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పలు కుటుంబాల సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. అనారోగ్యంతో మరణించిన వంగాల మల్లమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబాన్ని ఓదార్చి, ఆర్థిక సాయం అందజేశారు. ఇటీవల అనారోగ్యంతో పంగపాక ఈదమ్మ కుటుంబ సభ్యులను, చింత పిచ్చయ్య కుటుంబ సభ్యులను, వర్రె పద్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాగ కుటుంబాన్ని, అనారోగ్యంతో మరణించిన పనమటి పిచ్చమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ దాసరి రాజు, తొండ్లాయి సర్పంచ్ బింగి కొండయ్య, బింగి మహేష్, జెనిగ కనకయ్య కమ్మలపల్లి మల్లేష్, నాగరాజు, విజ్జయ్, తదితరులు పాల్గొన్నారు.

ఈశ్వరుని కటాక్షం కలగాలి

నవతెలంగాణ-కేతపల్లి



ఈశ్వరుని కటాక్షంతో ప్రజలు సుఖ సంతోషాలతో విరజిల్లాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. కేతపల్లి మండలంలోని ఇనుపాముల గ్రామంలోని శ్రీ పచ్చల పార్వతి సోమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హజరై ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇనుపాముల గ్రామ సర్పంచి జాల వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, శివాలయ చైర్మెన్ కానుగు యాదగిరి, ధర్మకర్తలు పాశం లలిత ప్రభాకర్‌రెడ్డి, బత్తుల సత్యనారాయణరెడ్డి, దర్శనపు లింగయ్య, తిరుగుడు నిరంజన్ యాదవ్, పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

శివుని ఆశీస్సులు అందరికీ ఉండాలి

శివుని ఆశీస్సులు ప్రజలందరికీ కలిగి ఆనందంగా ఉండాలని నగరికల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఆదివారం మండలంలోని ఇనుపాముల గ్రామంలోని శ్రీ పచ్చల పార్వతి సోమేశ్వర స్వామి కళ్యాణోత్సవంకి హాజరై ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బొజ్జ సందర్ బీఆర్ఎస్ నాయకులు బత్తుల దయాకర్‌రెడ్డి, కంచర్ల మహేందర్‌రెడ్డి, పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. కేతేపల్లి శ్రీ శంభు లింగేశ్వర స్వామి దేవాలయంలో శివపార్తుల కళ్యాణం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ అలుగుబెల్లి కేశవరెడ్డి, ధర్మకర్తలు పాల్గొన్నారు.

ఇష్టకామేశ్వర స్వామినీ దర్శించుకున్న ఎమ్మెల్సీ

నవతెలంగాణ-పెద్దవూర



నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం బట్టుగూడెంలో మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని ఆదివారం ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి ఇష్టకామేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ కమిటీ సభ్యులుపూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక అభిషేకం నిర్వహించి పూజలు చేశారు. అనంతరం సాంప్రదాయ పద్ధతుల్లో పూజారులు పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కండువాలతో సత్కరించి, ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడారు. మహాశివరాత్రి సందర్భంగా ప్రజలకు ఉన్న ఇబ్బందులు అన్ని తొలగి వారు సుఖసంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్, సర్పంచ్ నడ్డి లింగయ్య, నక్కల రామంజిరెడ్డి, బుర్రి రామ్‌రెడ్డి, మండల బీఆర్ఎస్ నాయకులు నడ్డి సత్యం, గ్రామస్తులు, భక్తులు, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

నవతెలంగాణ-చింతపల్లి



ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనలవర్చుకోవాలని మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం అన్నారు. ఆదివారం చింతపల్లి మండలంలోని కురుమేడ్ గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా శివపార్వతీల కళ్యాణ మహోత్సవంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎంపీటీసీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, ఎంపీటీసీ కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షులు గౌని సత్తయ్య, నాది సత్యనారాయణ, ఉప్పు లింగప్ప, నాదిరి నరసింహ, ఉప్పు భూషణ్, మాజీ సర్పంచ్ గౌని జంగయ్య, నాదిరి రమేష్, నాదిరి గణేష్, కుంభం కృష్ణయ్య, కోట్ల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్లకు రూ.27.05 కోట్లు మంజూరు

- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గంలోని గిరిజన తండాలను కలుపుతూ ఎస్‌టీ సబ్ ప్లాన్ ద్వారా బీటీ రోడ్ల నిర్మాణానికి రూ.27.05 కోట్లు మంజూరైనట్లు దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని దేవరకొండ పట్టణ శివారులోని పీడబ్ల్యూడీ రోడ్డు నుండి నసర్ల బండ తండా మీదుగా గొల్లగూడెం ఐదు కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి మూడు కోట్ల 90 లక్షలు, దేవరకొండ మండలం మహబూబ్నగర్ పిడబ్ల్యుడి రోడ్డు నుండి కర్ణాటక పల్లి రవీంద్ర నగర్ కాలనీ మీదుగా వెంకట తండా వరకు మూడు కిలోమీటర్లు బీటీ రోడ్డు నిర్మాణానికి రెండు కోట్ల 34 లక్షలు రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. చందంపేట మండలం యాపల బావి తండా పిడబ్ల్యు రోడ్డు నుండి బండమీది తండా, వెంకట్ నాయక్ తండా, చెంచు కాలనీ వరకు 4 కిలోమీటర్లు నిర్మాణానికి మూడు కోట్ల 12 లక్షలు, పోలియో నాయక్ తండ నుండి బోడబండ తండా వరకు సుమారు నాలుగు కిలోమీటర్ల రెండు కోట్ల 73 లక్షలు, యాపల బావి పీడబ్ల్యు రోడ్డు నుండి వరకు కోటి 56 లక్షలు, ఎల్లప్పడి పిడబ్ల్యూ రోడ్డు నుండి పెద్ద మూల మీదుగా చిత్రియాల వరకు నాలుగు కోట్ల 83 లక్షల రూపాయలు, మంజూరయ్యాయని తెలిపారు. నేరేడు గుమ్మ మండలం కాచరాజుపల్లి నుండి చర్ల తండా, ఉప్పు గండి తండా ,పడమటి తండా, పీర్ల చావడి తండా, పిల్లి గుండ్ల తండా వరకు రెండు కోట్ల 73 లక్షలు, కాచరాజు పల్లి పిడబ్ల్యుడి రోడ్డు నుండి కేతపల్లి వరకు కోటి 17 లక్షలు, చింతపల్లి మండలం మల్లేపల్లి మాల్ పిడబ్ల్యుడి రోడ్డు నుండి బోటి మీది తండా వరకు కోటి 17 లక్షలు,



కొండమల్లేపల్లి మండలం మహబూబ్నగర్ పిడబ్ల్యు డి రోడ్డు నుండి జేత్య తండా వరకు కోటి 17 లక్షలు, జ్యోతి పూరి తండా నుండి ఆంబోత్ మేఘ్యు తండా వరకు 93 లక్షల రూపాయలు, పెద్ద మునిగల్ పిడబ్ల్యు రోడ్డు నుండి ఇస్రావతి తండా శివారు వరకు కోటి నాలుగు లక్షల చొప్పున నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. గతంలో కూడా ట్రైబల్ వెల్ఫేర్ ప్రత్యేక నిధుల ద్వారా 33 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. నియోజకవర్గంలో ట్రైబల్ వెల్ఫేర్ ,ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, శాఖల ద్వారా దాదాపు 200 కోట్లు మంజూరైనట్లు ఆయన తెలిపారు ,వీటిలో కొన్నింటికి టెండర్లు పిలవడం, మరికొన్నింటికీ పిలవడానికి ప్రయత్నాలు, మరికొన్ని రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, దేవరకొండ ఎంపీపీ నల్లగాసు జాన్ యాదవ్, జెడ్పీటీసీ మార్పాకుల అరుణ సురేష్ గౌడ్ ,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్ ,పున్న వెంకటేశ్వర్లు, మల్లారెడ్డి ,పొన్నబోయిన సైదులు, బొడ్డుపల్లి కృష్ణ ,తౌఫికద్రి, ఇలియాస్, తదితరులు పాల్గొన్నారు.

చత్రపతి శివాజీ జయంతి వేడుకలు


నార్కట్‌పల్లి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

కోట్లాది భారతీయులకు స్ఫూర్తిదాయకుడు చత్రపతి వీర శివాజీ ఆశయ సాధన కోసం నేటి యువత కృషి చేయాలని జిల్లా గ్రంధాలయ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. హిందూ వాహిని ఆధ్వర్యంలో ఆదివారం చత్రపతి శివాజీ జయంతోత్సవాలను పురస్కరించుకొని నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. చత్రపతి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిన్న నారాయణపురం సర్పంచ్ కొత్త నరసింహయాదవ్, హిందూ వాణి సభ్యులు రాజు, నాగరాజ్, మల్లేష్, శివ, కార్తీక్, జెట్టి వెంకన్న, మహేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



చిట్యాలటౌన్

చిట్యాలటౌన్ : చత్రపతి శివాజీ 394వ జయంతిని పురస్కరించుకొని బీఎస్పీ చిట్యాల మండలం కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా బీఎస్పీ అధ్యక్షులు పూదరి సైదులు, జిల్లా ఇన్‌చార్జి ఆదిమల్ల గోవర్ధన్, పంబాల అనిల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్యార మారయ్య, కత్తుల కాన్షిరాం, పోకల ఎలిజబెత్, ఎర్రసాని జంగయ్య, పావిరాల నరసింహయాదవ్, చుక్క పూజిత, మేడి సంతోష్, శాంతి, కుమార్, శంకర్ రమేష్, తదితర బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీ ఐదవ వార్డులో ఆ వార్డు కౌన్సిలర్ రమేష్ జీ ఆధ్వర్యంలో ఆదివారం చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏబీఎస్ సాగర్ పట్టణ అధ్యక్షుడు రమావత్ మోహన్ నాయక్, కౌన్సిలర్ మంగతా నాయక్, ఆరె కటిక సంఘం నాయకులు అశోక్ జి, ఈశ్వర్ జి, రుక్మోజీ, మోహన్ లాల్, నర్సింగరావు, చందోజి, జాంగిర్, శివ, సాయి, రామచందర్, యాదిలాల్, వెంకోజి, బీఆర్ఎస్ నాయకులు వీరయ్య, చంద్రమౌళి, కట్టెబోయిన చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలో ఆదివారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆరె సంక్షేమ సంగం శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ 393 జయంతి వేడుకలు భారీ ర్యాలీ నిర్వహించి ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూల మాల వేసి జెండా ఎగురవేశారు. ఈ


చిట్యాల

కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్షులు కంటల సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మురల విజయకుమార్, జిల్లా గౌరవ అధ్యక్షులు భూతలా బిక్షపతి, గ్రామ శాఖ అధ్యక్షులు మురల రామలింగస్వామి, ప్రధాన కార్యదర్శి నాగంపల్లి కిషోర్, వార్డు సభ్యులు సాపిడి సోమయ్య, సింధే ఆంజనేయలు, మురల తీర్మాలయ్య, తదితరులు పాల్గొన్నారు.



నాగార్జునసాగర్

టీపీసీసీ రాష్ట్ర నాయకులు ద్రైద రవీందర్ చత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకుని ఆదివారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దకాపర్తిలో శివాజీ జయంతి వేడుకలు

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో ఆదివారం నాడు చత్రపతి శివాజీ మహరాజ్ 393 జయంతి సందర్భంగా ఛత్రపతి శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించి, శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు, బీజేపీ నాయకులు తదితరులున్నారు